నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 21, మే 2026 16 పేజీలు





# బస్సులకు.. ఫిట్‌నెస్ టెస్ట్‌లు

## ప్రారంభమైన తనిఖీలు

- జూన్ 1 నాటికి పరీక్షల పూర్తికి చర్యలు
- ఫిట్ నెస్ లేకుండా నడిపితే చర్యలు
- జూన్ 1 నుండి పున ప్రారంభం కానున్న జూనియర్ కాలేజీలు

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

వేసవి సెలవుల అనంతరం జూనియర్ కళాశాలలు జూన్ 1న పున ప్రారంభం కానున్నాయి. పాఠశాలలు జూన్ 12న ప్రారంభమవుతాయి. 2026, 27 విద్యా సంవత్సరం పున ప్రారంభానికి సమయం దగ్గర పడింది. ఇప్పటికే ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేటు జూనియర్ కాలేజీల అధ్యాపకులు ప్రచారాలు చేస్తున్నారు. పదవ తరగతి విద్యార్థుల వివరాలను సేకరించి ఇంటర్మీడియట్లో తమ కాలేజీల్లో చేర్పించాలని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల లెక్చరర్లు కోరుతున్నారు. ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను, విద్యార్థులను కలుస్తూ ఒప్పందం చేసుకుంటున్నారు.

కాలేజీల పున ప్రారంభానికి మరో పది రోజులు సమయం ఉండడంతో ప్రచారం మరింత వేగవంతం అయింది. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను తమ తమ విద్యాసంస్థలకు రప్పించుకునేందుకు ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. విద్యార్థుల గృహాల ముందుకే ప్రైవేటు బస్సులు వెళ్తున్నాయి. నిత్యం ఉదయం బస్సుల్లో తీసుకెళ్లి సాయంత్రం తిరిగి విద్యార్థుల గృహాల ముందు దింపుతున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రైవేటు బస్సులకు సామర్థ్య పరీక్షలను సంబంధిత శాఖ అధికారులు ప్రారంభించారు.

2 లో..




2 లో..

### యాదాద్రి జిల్లాలో

# మెప్మా మెగా స్కాం..

- బోగస్ సంఘాలతో రూ.6.26 కోట్ల దోపిడి ..?
- ఆర్పీలు, బ్యాంకు సిబ్బంది కుమ్మక్కు
- ఫోర్జరీ పత్రాలతో ప్రజాధనం స్వాహా
- ఎం సి పి పోర్టల్‌కు టోకరా నకిలీ
- డాక్యుమెంట్లతో రుణాల మంజూరి
- బ్యాంకు లింకేజీ రుణాల్లో భారీ గోల్ మాల్
- భువనగిరి మున్సిపాలిటీలో వెలుగు చూసిన భారీ అక్రమాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో మహిళా సంఘాల పేరుతో నడిచిన భారీ ఆర్థిక అక్రమాల వ్యవహారం సంచలనంగా మారింది. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను కొందరు మెప్మా ఆర్పీలు, బ్యాంకు అధికారులు, స్థానిక సిబ్బంది కుమ్మక్కై బోగస్ మహిళా సంఘాల పేరిట కోట్ల రూపాయలు దోచుకున్నట్లు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. ప్రాథమిక విచారణల్లోనే సుమారు రూ.6 కోట్ల 26లక్షల 53 వేల 839 రూపాయల మేర నిధులు అక్రమంగా మళ్లించినట్లు అధికారుల తనిఖీల్లో బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం.

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాల నిర్వహణ బాధ్యతలు చూసే మెప్మా ఆర్పీలు, కొందరు బ్యాంకు సిబ్బంది, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి బోగస్ సభ్యులను సృష్టించి రుణాలు పొందినట్లు విచారణలో తేలినట్లు తెలుస్తోంది. మొత్తం 38 మహిళా సంఘాల్లో భారీ స్థాయిలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు సంబంధిత శాఖల ప్రాథమిక తనిఖీల్లో బయటపడినట్లు సమాచారం. వాస్తవానికి మహిళా సంఘాలకు ఇచ్చే బ్యాంకు లింకేజీ రుణాల్లో సభ్యుల వివరాలను మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎంసీపీ) ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం

# మైనర్‌ను పెళ్లిచేసుకున్న కానిస్టేబుల్

- చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు
- బాలికను భరోసా సెంటర్‌కు తరలింపు



2వ పేజీలో..

హుజూర్‌నగర్ క్రైమ్,మే 20, (ప్రభాతవార్త): హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కానిస్టేబుల్ బాలికను పెళ్లి చేసుకున్న ఘటనపై

# మెడికల్ దుకాణాల బంద్

- కార్పొరేట్ మెడికల్ దుకాణాలకు వ్యతిరేకంగా బంద్ నిర్వహణ
- ఆన్లైన్ విధానం వద్దంటున్న మెడికల్ దుకాణాల యాజమాన్యాలు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బంద్ విజయవంతం




2వ పేజీలో..

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

భువనగిరి రూరల్ మే 20 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన రాయగిరి పరిధిలోని బైపాస్ రోడ్డుపై దీప్తి హోటల్





2వ పేజీలో..

## బస్సులకు ఫిట్‌నెస్ టెస్ట్‌లు

### మొదటి పేజీ తరువాయి..

మాత్రం ఫిట్నెస్ లేకుండా బస్సులను నడిపితే మోటార్ వాహనాల అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు తమ విద్యాసంస్థల బస్సుల సామర్థ్యాలను తనిఖీ చేయించుకుని ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది. మోటార్ వాహనాల చట్టం ప్రకారం తనిఖీలు నిర్వహించిన అనంతరం ధ్రువీకరణ పత్రం పొందిన తర్వాతే బస్సులను బయటకు తీసి నడపాల్సి ఉంటుంది. ధ్రువీకరణ పత్రం తీసుకోకుండా బస్సులను రోడ్డు ఎక్కిస్తే సీజ్ చేసే అధికారం మోటార్ వాహనాల అధికారులకు ఉంటుంది. అధికారిక లెక్కల ప్రకారం సూర్యాపేట జిల్లాలో 537 విద్యాసంస్థల బస్సులు , నల్లగొండ జిల్లాలో 840 బస్సులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 197 బస్సులు ఉన్నాయి. వీరంతా బస్సుల సామర్థ్యాలను తనిఖీ చేయించుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉంటుంది. జూన్ 1 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేస్తే ఆ తర్వాత వాహనాలను నడిపేందుకు అనుమతిస్తారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొన్ని బస్సులకు ధ్రువీకరణ పత్రాలు లేకుండానే తిరుగుతున్నట్లు సమాచారం. ధ్రువీకరణ పత్రాలు లేనివారు తప్పని సరిగా సామర్థ్య పరీక్షలను చేయించి పత్రాలను పొందాల్సి ఉంటుంది. బస్సులు సురక్షితంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులు కూడా క్షేమంగా విద్యాసంస్థలకు, గృహాలకు రోజు వెళ్లి వచ్చే అవకాశం ఉంటుంది. అందులో భాగంగానే అధికారులు బస్సులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు బస్సుల్లో సిలిండర్లు ఉంచాలి. హ్యాండ్ బ్రేక్, సిగ్నల్స్, మెడికల్ కిట్లు, ఎమర్జెన్సీ డోర్ లాక్ సక్రమంగా పనిచేస్తుందా లేదా తదితర విషయాలను మోటార్ వాహనాల అధికారులు పరిశీలిస్తారు. బస్సుల ఇంజన్ కండిషన్ తోపాటు పిల్లలు ప్రయాణించేందుకు అనుకూలంగా ఉందా అనే విషయాన్ని కూడా తనిఖీ చేస్తారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి కంటిచూపుకు సంబంధించిన ధ్రువపత్రాలను కూడా పరిశీలిస్తారు. విద్యాసంస్థల యాజమాన్యాలు వీటన్నిటిని తయారు చేసుకుని సామర్థ్య పరీక్షల సమయంలో చూయించాల్సి ఉంటుంది. ఈ మేరకు మోటార్ రవాణా శాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు సమాచారాన్ని అందజేసి సామర్థ్యాల పరీక్షలను ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో ఎక్కువగా ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తిరుమలగిరి, తుంగతుర్తి ప్రాంతాలలో ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, నాగార్జునసాగర్ యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, ఆలేరు, బీబీనగర్, చౌటుప్పల్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే ధ్రువీకరణ పత్రాలను అందజేసే దిశగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## యాదాద్రి జిల్లాలో మెప్మా మెగా స్కాం..

### మొదటి పేజీ తరువాయి..

తప్పనిసరి. సభ్యురాలి పొదుపు, చెల్లింపు సామర్థ్యం, సంఘం స్థితి ఆధారంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి. కానీ భువనగిరిలో మాత్రం ఎంపీపీ పోర్టల్‌లో నమోదు చేయకుండానే నకిలీ సభ్యుల పేర్లతో ఫోర్జరీ పత్రాలు తయారుచేసి కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ అక్రమాల్లో కెనరా బ్యాంకు కు చెందిన కొందరు సిబ్బంది పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేసే ప్రక్రియలో కచ్చితమైన ధృవీకరణ లేకుండానే రుణాలు విడుదల కావడం వెనుక బ్యాంకు అధికారుల సహకారం లేకుండా సాధ్యం కాదన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది. బ్యాంకు లింకేజీ రుణాల విడుదలలో పాల్గొన్న సిబ్బంది పాత్రపై ప్రత్యేక నివేదిక సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు అందిన వెంటనే మరిన్ని చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు లోతైన విచారణ చేపట్టగా, అక్రమాల్లో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో స్వరాజ్యలక్ష్మి, బిందు, సిరియాల, దివ్య ల పై కేసులు నమోదు చేసి పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఇంకా పలువురు ఆర్పీలు, మధ్యవర్తులు, బ్యాంకు సిబ్బంది పేర్లు విచారణలో వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. బోగస్ మహిళా సంఘాల సృష్టి వెనుక స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది పాత్ర ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. సంఘాల ధృవీకరణ, సభ్యుల వివరాల పరిశీలన, పత్రాల ప్రాసెసింగ్‌లో అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం లేకుండా ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరిగే అవకాశం లేదని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తోంది. సంఘ సభ్యులు రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తే పూర్తి వడ్డీ రాయితీ కూడా ప్రభుత్వం భరిస్తోంది. ఇలాంటి పథకాలను లక్ష్యంగా చేసుకుని కొందరు అక్రమార్కులు ప్రభుత్వ ఖజానాను దోచుకోవడం ఇప్పుడు జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భువనగిరి మున్సిపాలిటీలో బయటపడిన ఈ భారీ స్కాం తరహాలోనే చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో కూడా మహిళా సంఘాల నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు అందినట్లు సమాచారం. దీంతో జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించి అక్కడ కూడా లోతైన దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొనసాగుతున్న సమగ్ర విచారణలో మరిన్ని సంచలన విషయాలు వెలుగుచూడనున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, మధ్యవర్తుల మధ్య ఉన్న లావాదేవీలు, నకిలీ పత్రాల తయారీ, రుణాల విడుదలపై అధికారులు ఆధారాలు సేకరిస్తున్నట్లు సమాచారం. విచారణ పూర్తయితే యాదాద్రి జిల్లాలో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద మహిళా సంఘాల ఆర్థిక కుంభకోణంగా ఈ కేసు నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మెడికల్ దుకాణాల బంద్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ పిలుపుమేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ షాప్‌ల బంద్ విజయవంతమైంది. కార్పొరేట్ మెడికల్ షాపులకు వ్యతిరేకంగా చేపట్టే మెడికల్ దుకాణదారుల సమ్మెకు పలువురు మద్దతు ప్రకటించారు. ప్రజా ఆరోగ్య ప్రయోజనాలను కాపాడేదుకు ఆరోగ్య సంరక్షణ చర్యలను బలోపేతం చేసేందుకు సమాజానికి ఆరోగ్య సంరక్షణ సేవలను అంతరాయం లేకుండా చూడడం తదితర అంశాలతో బంద్ నిర్వహిస్తున్నట్లు పలువురు మెడికల్ షాపుల యజమానులు తెలిపారు. బంద్ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం 24 గంటల పాటు ఫార్మసీలు తెరిచి ఉంచారు. ఫార్మసిస్టులు



అందుబాటులో ఉన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అనుసంధానంగా ఉన్న మెడికల్ దుకాణాలను తెరిచి ఉంచాలని రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి ఆదేశించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వము ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసింది. ఆన్లైన్ ద్వారా మందులను కొనుగోలు చేసుకునే విధానాన్ని మెడికల్ దుకాణాల యాజమాన్యాలు, ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వ్యతిరేకిస్తూ బంద్ చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మెడికల్ దుకాణాలన్నీ పూర్తిగా మూసివేశారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, తిరుమలగిరి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్లగొండ, నకిరేకల్, దేవరకొండ, మునుగోడు, భువనగిరి, ఆలేరు, బీబీనగర్, చిట్యాల, చౌటుప్పల్ తదితర పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో ఉన్న మెడికల్ దుకాణాలు కూడా మూసివేశారు. వారు తలపెట్టిన బందుకు పలు పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు. మెడికల్ దుకాణాల యాజమాన్యాలు నష్టపోకుండా ఉండే విధానాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోని మెడికల్ దుకాణాలు కూడా మూసివేశారు. కొంతమేరకు ప్రజలకు ఇబ్బంది కలిగినప్పటికీ ప్రభుత్వం మాత్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది.

## మైనర్‌ను పెళ్లిచేసుకున్న కానిస్టేబుల్

### మొదటి పేజీ తరువాయి..

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన నాయిని అనిల్ కుమార్ యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ లో ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అనంతగిరి మండలానికి చెందిన బాలిక తో ఈ నెల 9న ఇరువర్గాల తల్లిదండ్రుల అనుమతితో హుజూర్ నగర్ పట్టణంలో అర్ధరాత్రి వివాహం జరిపించారు. ఈ క్రమంలో ఇది మైనర్ వివాహమని జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారులకు గుర్తు తెలియని సమాచారమిచ్చారు. దీంతో సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా చర్య లు తీసుకోవాలని కేసు వర్కర్ బత్తిని వంశీ, సోషల్ వర్కర్ రాత్రికింది సాయి హుజూర్ నగర్ ఐసిడిఎస్ సెక్టార్ ఇంచార్జి సారెడ్డి సోమమ్మ పోలీసు స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేసారు. దీంతో కేసు నమోదు చేసి బాలికను కౌన్సిలింగ్ కోసం సూర్యాపేట భరోసా సెంటర్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ నరేష్ తెలిపారు. బాలిక స్టేట్మెంట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

### మొదటి పేజీ తరువాయి..

సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై ఎం అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చందుపట్ల గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మీకాంత్ (24) సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలానికి చెందిన వనపర్తి ప్రమోద్ (23)తండ్రి శివయ్య రాయగిరి లోని యూనిటీ కళాశాలలో చదువుతున్నారు. ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై రాయగిరి నుంచి భువనగిరికి వెళ్తుండగా మార్గమధ్యంలో దీప్తి హోటల్ సమీపంలో వెనక నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఇద్దరు రోడ్డుపై ఎగిరి పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందడంతో స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి జమ్ముల వెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

### వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించిన అధికారులు

కొత్తగూడెం, మే 20 ప్రభాతవార్త

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 2వ తేదీన నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై ఇంచార్జ్ జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కే.అజయ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కార్యాలయంలో అధికారులు సమీక్షాసమావేశం నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్), వెల్ఫేర్ !! సిఎస్ఆర్ ఛాంబర్ లో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ!!ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. 2వ తేదీ ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో తెలంగాణ ఆవిర్భావ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లును చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ!!ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులను ఆదేశించారు. సింగరేణి పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, సింగరేణీయులు మరియు వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జీఎం(ఈ!!ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాథం, ఏజిఎం(పర్సనల్) పిఎం వింగ్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, ముకుంద సత్యనారాయణ, డిజిఎం (ఈ!!ఎం) వర్క్ షాప్ ఎం.రాజ శేఖర్, డిజిఎం(ఈ!!ఎం) ట్రాన్స్పోర్ట్ బి.సీతారాం, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ కే. నాగరాజు, సివిల్ డిపార్ట్మెంట్ ఎస్ఈ పి. రాజేంద్రప్రసాద్, ఎస్ఈ (ఈ!!ఎం) ఏ. నరేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్, సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ డి. నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పి.కె.వరప్రసాదరావు సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మల్లేష్

మోటకొండూర్, మే 20, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా రెండ వసారి గంగాపురం మల్లేష్ ను బుధవారం నియమించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి లు అధికారిక నియామక పత్రం ను అందజేశారు. గంగపురం మల్లేష్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామ కానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐల య్య,ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మదర్ డైరీ ఛైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుడు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది..

. ఆలేరు, మే 20 (ప్రభాతవార్త) :



"కార్మికుడు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం శారాజీపేట గ్రామానికి చెందిన ఏడీఎస్, ఎన్సీఆర్ఎంయూ నాయకుడు డాక్టర్ డా. చిలుకు స్వామి ప్రభుత్వం ప్రకటించిన "శ్రమ శక్తి అవార్డు"కు ఎంపిక కావడంతో కొల్లూరు గ్రామంలోని ఘన సన్మాన సభ నిర్వహించారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డా. చిలుకు స్వామిని శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చేయడం ఆనందదాయకమని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న డా. చిలుకు స్వామి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మహేందర్, గంగుల శ్రీనివాస్, రచ్చ రామ్ నరసయ్య, కంతి మహేందర్, బెంజరం రవి, మొగులగాని మల్లేష్, యకమ్మ, మొగలిగాని నర్సయ్య, సిరబోయిన వెంకటేష్ యాదవ్, ఐలి కృష్ణ,మామిడాల భానుచందర్,పరదేసంతోష్,కెమిడిసిద్దేశ్వర్ పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి పరామర్శ

రాజాపేట, మే 20 ప్రభాతవార్త

దూది వెంకటాపురం గ్రామానికి చెందిన ఉకంటి వెంకట్ రెడ్డి మృతిచెందగా బుధవారం కుటుంబ సభ్యులు అయిన మాజీ ఎంపీపీ ఉకంటి అరుణ బుచ్చిరెడ్డి లను డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఆలేరు కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లేశం గౌడ్, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నాగిర్తి జనార్దన్ రెడ్డి, అంజిరెడ్డి సోషల్ మీడియా మండల్ కన్వీనర్ గంధముల సురేష్, వెంకటపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు పాల్గొన్నారు

## మజ్జిగ పాకెట్లు పంపిణీ

రాజాపేట మే 20 ప్రభాతవార్త

తీవ్ర ఎండల నేపథ్యంలో రాజాపేట మండలం నమిల గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు, రైతుల కు మజ్జిగ ప్యాకెట్లు సర్పంచ్ పులి రాజు ముదిరాజ్, జెట్ట సిద్దులు లు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కూలీలు కృతజ్ఞతలు చెప్పారు

## కల్వపల్లికి ప్రత్యేక విద్యుత్తు లైన్ ఏర్పాటు పట్ల హర్షం

రాజాపేట మే 20 ప్రభాతవార్త

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి వ్యవసాయానికి ప్రత్యేక విద్యుత్తు లైను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి సర్పంచ్ ఇంజ లక్ష్మీ, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మంజూరి అయిన వెంటనే విద్యుత్తు డియి రాజపేట ఏఈ చంద్రశేఖర్ లు పనులు ప్రారంభించినందుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. కాల్వపల్లి గ్రామానికి సపరేట్ ఫీడర్ లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని కి తెలియజేయడంతో కాల్వపల్లి గ్రామానికి ఫీడర్ శాంక్షన్ చేశారన్నారు.

## రాజాపేట లో మెడికల్ షాప్ ల బంద్ సక్సెస్

రాజాపేట మే 20 ప్రభాతవా

దేశవ్యాప్త మెడికల్ షాప్ ల బంద్ కార్యక్రమంలో బుధవారం రాజపేట మండలంలో మెడికల్ షాపుల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా మెడికల్ షాపులను పూర్తిగా బంద్ చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ న్యాయమైన కోర్కెలను సాధించుకునేందుకు మెడికల్ షాపులను బందు చేసినట్లు సహకరించిన కష్టమర్ దేవుళ్లకు యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ కమిటీ సభ్యులు నంగునూరు సోమయ్య కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల మెడికల్ షాపుల యజమానులు ఉన్నారు.

## కుర్రారం గ్రామాభివృద్ధికి నిధులు కోరిన సర్పంచ్

రాజాపేట మే 20 ప్రభాతవార్త



రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సర్పంచ్ బొడ్డు భాస్కర్ కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన ఏర్పాట్ల కోసం నిధులు కోరినట్లు బొడ్డు భాస్కర్ చెప్పారు. ఈ విషయంపై బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. పాండవుల బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



ఆలేరు, మే 20 (ప్రభాతవార్త) :

ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేట వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంధమల్ల అశోక్, పట్టణ అధ్యక్షులు కట్టెకొమ్ముల సాగర్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మాజీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాస్, సర్పంచ్ వెంకటరాజు, కాంగ్రెస్ నాయకులు నీలం వెంకటస్వామి, అరె ప్రశాంత్, కానుగు బాలరాజు, జెట్ట సిద్దులు, మల్లెల శ్రీకాంత్, చిన్నం యాదగిరి, సంతోష్, పర్శ నరేష్, సంగి రంజిత్, పాము శివ తదితరులు పాల్గొన్నారు.

## మందుల షాపుల బంద్ ప్రశాంతం

తుర్కపల్లి, మే 20 ప్రభాత వార్త

ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ రిజిస్ట్ ఏఐసిడి పిలుపుమేరకు బుధవారం తుర్కపల్లి మండలంలోని ఉన్న మందుల షాపులు మూసివేశారు. ప్రధానంగా ఆన్లైన్ లో మందుల అమ్మకాలను నిషేధించాలని ప్రిస్క్రిప్షన్ వెరిఫికేషన్ లేకుండా విచ్చల విడిగా మందుల అమ్మకాలు జరుగుతున్నాయని, వాటిని నిషేధించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ బంద్ లో మండలంలోని, మెడికల్ షాపులు బంద్ చేశారు

## బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకం ధ్వంసం...

రాజాపేట, మే 20 ప్రభాతవా



పొట్టిమర్రి కాల్వపల్లి మధ్యన గల బ్రిడ్జి నిర్మాణం శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కాల్వపల్లి మాజీ సర్పంచి ఇంజ నరసయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై లింగారెడ్డికి ఫిర్యాదు పత్రం అందజేసిన అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ 29వ, తేది సెప్టెంబర్ 2021 వ రోజున బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన అప్పటి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేపట్టినట్లు అట్టి శిలాఫలకాని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం,కాల్వపల్లి మాజీ సర్పంచి ఇంజ నరసయ్య, టీఆర్ఎస్ నాయకులు ఇంజబాబు రఘునాథపురం మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ తదితరులు ఉన్నారు.

## వడ్లు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం

మోటకొండూర్, మే 20, ప్రభాతవార్త;

వడ్లు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ ఆసిఫ్ కు బుధవారం బిజెపి నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు వడ్లు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందినది అని రైతులకు సరిపడా లారీలు పంపించి కల్లాలల్ల ఉన్న వడ్లు త్వరితగతిన ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే వర్షాకాలం ప్రారంభం కాబోతున్నది అనివడ్లు త్వరగా కొనుగోలు చేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పీసరి తిరుమల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాండ రంగారెడ్డి, గాజుల బాలరాజు గౌడ్, మల్ల అశోక్, గడ్డం రమేష్, రేగు మల్లేష్,రేగు ఉపేందర్, జివిలికపల్లి శ్రీను,భూమండ్ల మురళి, పాల్గొన్నారు.




## చిందు యక్షగాన కళాకారులకు బియ్యం అందజేత

తుర్కపల్లి, మే 20 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో చిందు యక్షగాన కళాకారులకు గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ తండ్రి జేరిపోతుల రాజయ్య జ్ఞాపకార్థం 50 కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో చిందు యక్షగాన కళాకారులు అంతరించిపోయే అవకాశం ఉందని వారికి తోచిన సహాయం గ్రామస్తులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల ఎల్లమ్మ,, జేరుపోతుల మాతయ్య, చంద్రయ్య, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు

## ఇంటి పైకి దూసుకెళ్లిన మట్టి టిప్పర్

మోటకొండూర్, మే 20 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో చెరువు మట్టి తరలిస్తున్న టిప్పర్,డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఇంటి పైకి దూసుకెళ్లడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్రమాదం జరిగిందని, టిప్పర్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ధ్వంసం అయిన ఇంటికి నష్టపరిహారం చెల్లించాలని ఇంటి యజమాని,గ్రామ ప్రజలు కోరారు.

## విద్యుదాఘాతానికి గురై పాడి గేదె మృతి

సంస్థాన్ నారాయణపురం, మే 20 ప్రభాతవా



మేతకు వెళ్లిన పాడు గేదె ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన బుధవారం నాగవారిగూడెంలో చోటుచేసుకుంది. నారాయణ పురం మండలం, అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని నాగవారిగూడెం ఏనుగు యాదిరెడ్డి పొలం వద్ద సర్వీస్ వైరుకు ఉన్న జీవ సపోర్టు వైరు తెగిపడింది. దానిని గమనించకుండా సమీప రైతు ముఖ్యర్ల గాలయ్య తన పశువులను రోజు వారిగా వారికోతలు పూర్తి అయినందున వరాలకున్న పచ్చి గడ్డి కోసం బర్రెలను మేపుతున్న తరణంలో తెగి ఉన్న వైరు తగలడం జరిగింది. ఈ ప్రమాదంలో బర్రె మృతి చెందడం జరిగింది. మృతి చెందిన బర్రె విలువ సుమారు రూ.1.10 లక్షలు ఉన్నదని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.

## 50 గ్రాముల గంజాయి స్వాధీనం.

సూర్యాపేట, రూరల్ మే 20, ప్రభాతవార్త:

జిల్లాలో గంజాయి విక్రయాలు, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో మరో వ్యక్తిని సూర్యాపేట రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ జి. రాజశేఖర్ తెలిపారు. కేసారం గ్రామ బొడ్రాయి వద్ద ఉన్న ఆటో స్టాండ్ సమీపంలో నిన్న మధ్యాహ్నం సుమారు 12:45 గంటల సమయంలో కేసారం గ్రామానికి చెందిన మెంతెబోయిన గణేష్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు సూర్యాపేట రూరల్ ఎస్సై ఎన్. బాలు నాయక్‌కు నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు నిర్వహించగా, గణేష్ వద్ద గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. విచారణలో అతడు మోతె మండలం రావిపాడు గ్రామానికి చెందిన ఎలుగు మహేష్ వద్ద నుంచి సుమారు అర కిలో గంజాయిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు. అందులో కొంత భాగాన్ని తానే సేవించగా, మరికొంతను విక్రయించినట్లు తెలిపాడు. మిగిలిన ఐదు ప్యాకెట్లలో ఉన్న సుమారు 50 గ్రాముల గంజాయిని సూర్యాపేటలో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు వెల్లడించారు. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈరోజు నిందితుడిని కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి అమ్మకం, రవాణా, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## మునగాల ఎస్ఐ పోస్ట్ భర్తీ చేయాలి

మునగాల ,మే 20, ప్రభాతవార్త

:మునగాల ఎస్సై పోస్ట్ భర్తీ చేయాలని మునగాల మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీలు అందులో సమస్య ఆత్మ గ్రామాలు ఉన్నప్పటికీ ఎస్సై పోస్ట్ ఖాళీగా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందని మండల ప్రజలు అయోమయం గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఈనెల 11 గతంలో పనిచేసిన ఎస్సై బి ప్రవీణ్ కుమార్ బదిలీపై మఠంపల్లి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయకపోవడంతో అసలే ఎన్ హెచ్ 65 నెంబర్ జాతి రహదారిపై 22 కిలో మీటర్ల మేర ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి మండలం లో సమస్య ఆత్మక గ్రామాలైన నరసింహుల గూడెం, కలకోవ,నారాయణ గూడెం, జగన్నాథపురం తదితర గ్రామాల్లో నిత్యం అల్లర్లు జరిగే విషయం తెలిసిందే. మండలంలో నిత్యం కేసులు నమోదయ్యే పోలీస్ స్టేషన్లో ఎస్సై పోస్ట్ ఖాళీగా ఉండటంతో ఇన్చార్జిగా ఏఎస్ఐలు బాధ్యతలు వ్యవహరించడం జరుగుతుంది. తక్షణమే మునగాల ఎస్సై పోస్ట్ భర్తీ చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని , శాంతిభద్రతలు పరిరక్షించే విధంగా చూడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## నాటి జ్ఞాపకాలు నేటికీ పదిలం



చిట్యాల రూరల్, మే 20, ప్రభాతవార్త :

ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితులు మూడు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 95లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 31ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంపై ఉబ్బితబ్బిబ్బయ్యారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరేలా మార్గనిర్దేశం చేసిన మాజీ ఉపాధ్యాయులు బోయ అంజయ్య, శంకరయ్యలను ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడి, పలు రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వవిద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకొని, ఆలింగనం చేసుకుంటూ అలనాటి పాఠశాల రోజుల మధుర స్మృతులను నెమరేసుకున్నారు. కుటుంబ పరిస్థితులు, ఉద్యోగాలు, వృత్తులు, జీవిత అనుభవాలు వంటి అనేక అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. డీజే పాటలతో నృత్యాలతో సందడి చేస్తూ సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరయ్య జీవితం నేటి నాయకులకు ఆదర్శనీయం

చిట్యాల రూరల్, మే 20, ప్రభాతవార్త

:దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన త్యాగధనుడని సీపీఎం మండల నాయకులు లడే రాములు పేర్కొన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించి మాట్లాడారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినా, తన ఆస్తులను పేదలకు పంచిపెట్టి, ఆకలి, దారిద్రం లేని సమసమాజం కోసం అలుపెరగని పోరాటం చేసిన త్యాగధనుడని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మేడేను పురస్కరించుకుని గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ ఖలీల్ ఎర్రజెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో లడే శ్రీను, పేర్వాల రాములు, మెట్టు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తకు సన్మానం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 20

ప్రసిద్ధ శైవ క్షేత్రం నార్కెట్పల్లి మండల చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన ధర్మకర్త గా నియమితులైన గద్దగూటి యాదయ్యని జనసేన పార్టీ నాయకులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడు తుంది భక్తులకుమౌలిక వసతులు కల్పించడంలో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మరిదు శివకృష్ణ గౌడ్, మెడబోయిన అశోక్ యాదవ్, యూత్ వింగ్ అధ్యక్షులు గొలుసుల హరీష్ యాదవ్ భండారపు మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉపాధి పనులు



నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:

మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులు ముమ్మురంగా కొనసాగుతున్నాయి. మండలంలోని 16 గ్రామాల్లో ఉపాధి సిబ్బంది దగ్గరుండి పనులను కొనసాగిస్తున్నారు. ఫీడర్ చానల్స్ నిర్మాణం, కంపచెట్ల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్మాణం, పంట కాలువల నిర్మాణం, పూడిక తొలగింపు తదితర పనులు జరుగుతున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 6 గంటలకే కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో త్వరగా పనులు ముగించుకుని ఇంటి ముఖం పడుతున్నారు. ఎండ తీవ్రతల నేపథ్యంలో టెంట్లు ఏర్పాటుతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించారు. ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచి కూలీలకు అందజేస్తున్నారు. ఒకవైపు మండల పరిషత్ అధికారులు మరోవైపు ఉపాధి సిబ్బంది పనులను పరిశీలిస్తూ వేగవంతం చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. కూలీలు పనులకు హాజరుకాగానే యాప్ లో ఫోటోలు తీస్తూ రోజు ఎంతమంది కూలీలు పనులకు వచ్చారు వివరాలను నమోదు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా పనుల వద్దకు వెళ్లి పనులను పరిశీలించి కూలీలకు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారు.

## పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి

మునగాల, మే 20, ప్రభాతవార్త :

గత రెండు రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. మే నెల అనగానే వేసవి ఉష్ణోగ్రతలు తారాస్థాయిగా పెరిగే విషయం తెలిసిందే ఈ క్రమంలో అత్యధిక మోతాదులో ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీనికి తోడు గ్రామాల్లో విద్యుత్ కోతలు ఉండడంతో ప్రతి ఒక్కరు చెట్టు కింద కూర్చునే పరిస్థితి నెలకొంది. ఒకపక్క వేడిమి మరోపక్క ఉక్క పోత ఉండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ వాడకం పెరగడంతోపాటు ఫ్యాన్లు కూలర్ల కింద ఉన్నప్పటికీ వేడిగాలే వస్తుందని పలువురు వాపోతున్నారు. ఫ్యాన్లు, కూలర్లు సరిపోకపోవడంతో ఏసీలకు అలవాటు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం నుండి అందించే 200 యూనిట్ల రాయితీ రీడింగ్ పెరిగిపోయే అవకాశం ఉందని దీంతో ప్రభుత్వ విద్యుత్ రాయితీ కోల్పోతున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా వేసవి ఉక్కపోతకు బిల్లుల మోత మరోసారి మోగుతున్నట్లు పలువురు ప్రజలు తెలుపుతున్నారు.

## పెంచిన ఇంధన ధరలు తగ్గించాలి

మునగాల, మే 20, ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ మండల నాయకులు సి హెచ్ సీతారామ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నాలుగు రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతానికి ఎన్నికలు జరిగిన సందర్భం లో గ్యాస్ ,పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచే ప్రసక్తే లేదని స్వాక్షాత్తు కేంద్ర మంత్రి ప్రకటించి, ఎన్నికల ఫలితాలు అనంతరం గ్యాస్ పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచుతూ ప్రకటన చేయడం హాస్యాస్పదమన్నారు.పెరిగిన ఇంధన ధరల వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గృహ వినియోగదారులు వాహనదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని తక్షణమే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో సిపిఐ నాయకులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, దుస్సా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులంతా రిజిస్ట్రీ చేయించుకోవాలి



నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:

రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ కోరారు. బుధవారం నడిగూడెంలో ఫార్మర్ రిజిస్ట్రీ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో కొంతమంది రైతులు రిజిస్ట్రీ ఎంచుకోలేదని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించి రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. మండలంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రైతులు తమ పూర్తి వివరాలను తెలియజేస్తే యాప్ లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రీ తప్పనిసరి అని దీని ద్వారా రైతులకు ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఏఈఓ పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో విఫలం

నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:

పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. లీటర్ పెట్రోల్ 112 రూపాయలకు చేరిందన్నారు. ప్రజలపై ధరల వడ్డనే వడ్డన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఒకవైపు గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు మరోవైపు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో మరింత ధరలు పెరిగే అవకాశం ఉన్నందున అ నియంత్రించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజానీకం జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. భారమైన ధరలు సామాన్యుల జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తుంది అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధరలు పెంచడమే సరిపోతుంది అన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో అగ్ని ప్రమాదాలు

నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:

వరి కొయ్యలకు రైతులు నిప్పులు పెడుతుండడంతో మండలంలో పలుచోట్ల అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు పోలీస్ శాఖ సిబ్బంది మరోవైపు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. సాయంత్రం కాగానే వరి కొయ్యలకు నిప్పులు పెడుతుండడంతో మంటలు వ్యాపిస్తూ వ్యవసాయ భూముల్లో ఉన్న విద్యుత్తు మోటార్లు, స్టార్టర్లు తదితర సామాగ్రి అగ్ని ప్రమాదానికి కాలిపోతున్నాయి. దీంతో పలువురు రైతులు నష్టపోతున్నారు. అంతేకాకుండా మంటలు వ్యాపిస్తుండడంతో గ్రామస్తులు కూడా ఆందోళన చెందుతున్నారు. తీవ్ర ఎండలు, వడగాల్పులు వీస్తున్న పరిస్థితుల నేపథ్యంలో వరి కొయ్యలకు నిప్పులు పెట్టడం సరైనది కాదని అధికారులు అంటున్నారు. భూసారం దెబ్బతింటుందని నష్టం వాటిల్లుతుందని చెబుతున్నప్పటికీ రైతులు పెడచెవిన పెట్టడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పోలీస్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మండలంలోని రామాపురం గ్రామంలో వరి కోయిలకు నిప్పులు పెట్టడంతో ఇరువురి రైతుల వ్యవసాయ విద్యుత్ మోటర్లు కాలిపోయాయి. రైతులకు నష్టం జరిగింది. పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంటుంది. మంటలు అదుపులోకి రాకపోతే గ్రామాల్లోకి వ్యాపించి గృహాలు, గడ్డివాములకు అంటుకొని మరిన్ని అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టే వారిని గుర్తించి అవసరమైతే కేసులు కూడా నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# గీత కార్మికులకు ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్టు పంపిణీ చేయాలి

**తిరుమలగిరి సాగర్ మే 20, ప్రభాతవార్త :**

బుధవారం మండలంలోని కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వేముల కొండ పుల్లయ్య హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో పనిచేస్తున్న గీత కార్మికులకు ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్ష కిట్టు పంపిణీ చేయాలని వృత్తిలో ఉన్న ప్రతి గీత కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వవలసింది అని వారికి ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీ ప్రకారం 4000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. అదేవిదంగా తాడిచెట్టు చెట్టు కాదు కల్పవృక్షం అని రాందేవ్ రావ్ 65 దేశాలలో తిరిగి చిన్న వంగడాలను మన రాష్ట్రానికి తెప్పించి ప్రదర్శనలో పెట్టినందుకు మండల కమిటీ తరఫున హర్షం వ్యక్తం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి మండల అధ్యక్షులు గుండు శీను, కార్యదర్శి దేవరకొండ లింగమయ్య తిరుమలగిరి సొసైటీ అధ్యక్షులు



భీమనపల్లి లింగయ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింగ్ సైదులు జిల్లా కమిటీ సభ్యుడు కాసాని సత్తయ్య సుర సైదులు జల్లెడ సైదులు భీమనపల్లి సత్యనారి కర్నాటి అంజయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మార్పీఎస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జయ ప్రదం చేయాలి



**హాలియా,ప్రభాతవార్త, మే 20:**

ఈనెల 25వ తేదీన నల్లగొండలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల భవన్లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల నాగార్జునసాగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 రిజర్వేషన్లు అమలవుతున్న విషయం మనందరికీ తెలిసిందే. కాబట్టి ఈ సాధించుకున్న ఫలాలను మాదిగ నిరుద్యోగులు,విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం పరుచుకునే విధంగా మందకృష్ణ మాదిగ గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు. కావున నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీలీశి రాష్ట్ర నాయకులు ఆడెపు నాగార్జున మాదిగ, లీలీశి జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్ మాదిగ లీలీశి జిల్లా కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ, లీలీశి మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ, లీలిశిలీ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ, లీలిశిలీ మండల గుర్రంపోడు అధ్యక్షుడు రమేష్ మాదిగ, లీలిశిలీ నాయకులు వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# జూనూతల స్టేజి వద్ద షార్ట్ సర్క్యూట్ తో ఎర్రచందనం తోట దగ్ధం 10 లక్షల ఆస్తి నష్టం

**.గుర్రంపోడు,మే 20,ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండల పరిధిలోని జూనూతుల స్టేజి వద్ద గల దేవరకొండకు చెందిన దొడ్డి గిరి యొక్క ఆరు ఎకరాల ఎర్రచందనం తోట యందు జరిగిన విద్యుత్ ఫేస్ టు ఫేస్ షార్ట్ సర్క్యూట్ వల్ల 6000 ఎర్రచందనం మొక్కలు దగ్ధమైనట్టు దొడ్డి గిరి బంధువు మురారి శెట్టి అంజయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో తోటలో ఉన్న విద్యుత్ స్తంభం వైర్లు ఫేస్ టు ఫేస్ అయి షార్ట్ సర్క్యూట్ జరగడంతో అగ్ని ప్రమాదం సంభవించినట్టు తెలిపారు.తోట లోపల ఉన్న డ్రిప్పు మరియు పైపులైన్లు అదేవిధంగా 6000



ఎర్రచందనం మొక్కలకు సంబంధించి సుమారు 10 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తరఫున ఆదుకొని తమకు న్యాయం చేయాలని ఆయన బాధితుడు దొడ్డి గిరి తరుపున కోరారు

# గుర్రంపోడు కేజీబీవీ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ**

**గుర్రంపోడు, మే 20, ప్రభాతవార్త:**




గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి 6,7,11 తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ మాట్లాడుతూ.. గుర్రంపోడు కేజీబీవీ కళాశాలలో 6 వ తరగతిలో 40 సీట్లు,7 వ తరగతిలో 20 సీట్లు, (ఇంటర్మీడియట్) 11వ తరగతి కంప్యూటర్ సైన్స్ కోర్సు నందు 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో అర్హులైన ఉపాధ్యాయ, అధ్యాపక బృందం కలదని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫామ్ అందజేయబడుతుందని, అదేవిధంగా కంప్యూటర్, క్రాఫ్ట్ విద్య, ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్పబడునని,మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించబడుతుందని మండల పరిధిలోని తల్లిదండ్రులు విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించినట్లయితే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని తెలియజేశారు

# ఆత్మకూర్ ఎం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కందడి అనంతరెడ్డి నియామకం

**ఆత్మకూరు ఎం మే 20 ప్రభాతవార్త**



ఆత్మకూర్ ఎం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా కందడి అనంతరెడ్డిని నియమించినట్లు డిసిసి అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య నియమించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.నాపై భారం పెట్టి నన్ను నియమించిన అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ముఖ్య నేతలు నన్ను ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నాపై భారం నుంచి నన్ను ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీ అందరి కృషితో ఇంకా పార్టీని ముందుకు తీసుక వెళ్తానని అనంతరెడ్డి హామీ ఇచ్చారు

## నాగార్జున సాగర్ వార్త

# ఈనెల 23 నుండి విత్తన వారోత్సవాలు

**త్రిపురారం, మే 20. ప్రభాతవార్త:.**



రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని రైతుల వ్యవసాయ అవసరాల కొరకు అవసరమైన విత్తనాలను అందించేందుకు ఈనెల 23 నుండి 30 వరకు విత్తన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎన్. లింగయ్య, స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ లు తెలిపారు. బుధవారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం లలో రూపొందించిన సన్న, దొడ్డు రకం విత్తనాలు రైతులకు అందించేందుకు అందుబాటులో ఉన్నాయన్నా రు. తక్కువ పంట కాలంతో అతి సన్నగింజ రకాలైన జేజీఎల్ 27 356, ఆర్ఎన్ఆర్ 150 48, సన్నగింజ రకాలైన బిపిటి 52 04, కేఎన్ఎం 16 38, కే పి ఎస్ 2874, కెపిఎస్ 62 51, దొడ్డు గింజ రకాలైన కేఎన్ఎం118, జేజీఎల్ 244 23 రకాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయన్నారు. అది సన్నగింజ రకానికి ప్రతి 10 కిలోల బస్తా కు ..770/ సన్న గింజ రకాలకు.. 750, దొడ్డు గింజ రకానికి.. 700 ల ధర ఉన్నందున కావాల్సిన రైతులు ఈ 9640370666,9848430317 చరవాణి నెంబర్లను సంప్రదించాలన్నారు

# మున్సిపాలిటీ కి స్థలం అందించడం అభినందనీయం

**నివేదిత.సూర్యాపేట, మే 20 (ప్రభాత వార్త) :**



సూర్యాపేట పట్టణ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ట్యాంక్‌బండ్ రోడ్డు విస్తరణకు విలువైన స్థలాన్ని ఉచితంగా కేటాయించిన డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ అభినందనీయులని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు సమీపంలో జాతీయ రహదారి-65 సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న శ్రీ సాయి సేవ సమితికి చెందిన స్థలంలో సుమారు 131 గజాల భూమిని ట్యాంక్‌బండ్ రోడ్డు విస్తరణ కోసం మున్సిపాలిటీకి బుధవారం అప్పగించారు.ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ నివేదిత లక్షాధి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన స్థలంలో విలువైన భాగాన్ని ప్రజల అవసరాల కోసం రోడ్డు విస్తరణకు ఉచితంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థలానికి హద్దులు నిర్ణయించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ స్థలం అందుబాటులోకి రావడంతో చెరువు చివరనున్న రోడ్డు మరింత వెడల్పు కానుందని, చెరువు ప్రవేశ ద్వారానికి ఆధునిక హంగులతో ఆర్చ్, గేట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీ సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు.ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ ఛైర్‌పర్సన్ విజ్ఞప్తి మేరకు గతంలో కూడా కొంత భూమిని రోడ్డు విస్తరణకు ఇచ్చామని, ప్రస్తుతం మరో భాగాన్ని కలిపి మొత్తం 500 గజాలకు పైగా స్థలాన్ని ఉచితంగా కేటాయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హన్మంతరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎండీ షఫీఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు, కౌన్సిలర్లు కొణతం రాజేష్, నాగుల వాసు, నామ అరుణ, అడ్వకేట్ నాతి సవిందర్, సముద్రాల మనోహర్ బాబు, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ సోమయ్య, టీపిబీఓలు అఖిల్, రెహమాన్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, రంజిత్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# ఎండాకాలమే పొంగిపొర్లే... వానకాలంలో పరిస్థితి ఏంటో...?

**అధికారుల నిర్లక్ష్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం**
**మురుగు నిండి మట్టిరోడ్లపై ఏరులైపారుతున్న వైనం**
**.మురుగు నీటి నుంచి నడవడంతో అరికాళ్ళకు తెగుళ్లు..నిర్మాణ లోపంతోనే పేరుకుపోయిన చెత్తచెదారం**
**దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు**
**పక్షం రోజులకే పదిసార్లు క్లీన్ చేసినా అంతే సంగతులు**
**ఎమ్మెల్యే చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి**

మునుగోడు,మే,20,ప్రభాతవార్త: లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలలో ప్రజా అవసరాలకు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



వ్యవస్థ అధికారుల నిర్లక్ష్యం,పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా మారుతుంది. పాలకుల అలసత్వం,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరిసి ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలు మెండుగా ఉన్నాయి.సరైన పద్ధతిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగు నిండి మట్టిరోడ్లపై ఎండాకాలమే పొంగిపొర్లితే... మరి వానాకాలంలో మురుగు నీరుతో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందోనని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్న సంఘటన నల్లగొండ జిల్లా,మునుగోడు మండలం, చీకటిమామిడి గ్రామంలో కనిపిస్తుంది.వివరాల్లోకి వెళ్తే...చీకటిమామిడి గ్రామంలో దాదాపుగా 4 వేల మందికి పైగా జనాభా ఉన్నారు.15వందలకి పైగా నివాసాలు ఉన్నాయి.అయితే గ్రామానికి సంబంధించిన మురుగు నీరు ఆర్ అండ్ బి రోడ్డుకు అనుకోని ఓపెన్ డ్రైనేజీ ఉన్నది.వర్షపు నీరు,మురుగునీరు కలిపి ఊరు చివరనున్న బచ్చన్నకుంటలోకి వెళ్ళేవి.కాలంమారుతున్న కొద్ది మనుషులకు భూములపై మక్కువ పెరిగి కబ్జాలు చేయడం అలవాటుగా మారింది. ఇందులో భాగంగానే మాజీ గ్రామ సర్పంచ్ కుటుంబం, గ్రామానికి చెందిన మరొక వ్యక్తితో కుమ్మక్కై మురుగునీరు,వరద ప్రవాహం బచ్చన్న కుంటలకు వెళ్లకుండా మట్టితో అడ్డు కట్టవేసి బచ్చన్నకుంటను కబ్జా చేసి నివాసాలుగా మార్చిన విషయం గ్రామ ప్రజలకు విధితమే. ఇలా బచ్చన్నకుంట



కనుమరుగు కావడంతో మురుగునీరుకు తావు లేకుండా పోయింది.ఇదే అదునుగా మార్చుకొని గ్రామానికి ఆనుకుని దళిత కుటుంబాలు,మరికొంత మంది బిసి కుటుంబాలు తమ వ్యవసాయ భూమిలోకి వెళ్లే మట్టి రోడ్డుకు మురుగునీరును అలాగే వర్షపు నీరును మళ్లించి రోడ్డును బురుదకూపంగా చేసి కిలోమీటర్ దూరంలోవున్న ప్రకృతి సిద్ధమైన లోట్లవాగులోకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించాలని అప్పటి సర్పంచ్ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారులను మభ్యపెట్టి గ్రామ పాలకవర్గం తీర్మానం చేయకున్నా చేసినట్లుగా అక్రమంగా తీర్మానాన్ని సృష్టించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అస్తవ్యస్తంగా చేపట్టారు.డ్రైనేజీ నుండి రోడ్ల వెంట మురుగునీరు పారడంతో వేరే దారి లేక ఆ మురుగునీరు నుండే రైతులు తమ వ్యవసాయ పొలంలోకి నడుచుకుంటూ వెళ్లడంతో అరికాళ్ళకు తెగుళ్ల వచ్చాయి.

**ఆ సమయంలో దళిత రైతుల ఆందోళన,రిలే దీక్షలు:**



ఆ సమయంలో దళిత కుటుంబాల రైతులు,కొంతమంది బిసి కుటుంబాల రైతులు కలిసి ప్రకృతి సిద్ధమైన లోట్లవాగులోకి మురికి కాల్వ నిర్మాణం చేపట్టవద్దని పెద్ద ఎత్తున ఆందోళనలు,రిలే దీక్షలు చేపట్టారు.అయినా అధికారుల అండతో ఆర్థిక బలంతో గ్రామ సర్పంచ్ ఆమె రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రైతులను అరెస్టు చేయించి పోలీసుల బందోబస్తుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు.గ్రామ మాజీ సర్పంచ్ భర్తే కాంట్రాక్టర్ కావడంతో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సక్రమంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించకపోవడంతో ప్లాస్టిక్,చెత్తచెదారం పేరుకుపోయి మురుగు నీరు నిలిచిపోతుంది. గ్రామపంచాయతీ కార్మికులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించినప్పటికీ గత కొంతకాలంగా ఇదే పరిస్థితి దాపురిస్తుంది.ఒక ఫీట్ సైజులో పైపులైన్ నిర్మాణం చేయడంవల్ల పక్షం రోజులకే పదిసార్లు డ్రైనేజీలోని మురుగును గ్రామ కార్మికులు క్లీన్ చేస్తున్నప్పటికీ ప్రజల వాడకంతో ఫలితం లేకుండా పోతుంది.

**ఎమ్మెల్యే చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి: చింతల లోకేష్ మొదటివార్డు సభ్యులు**

దాదాపుగా 10 లక్షల రూపాయలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం మురుగు నిండి రోడ్లపై ఏరులై పారు తుండడంతో దోమలు, వందులు,కుక్కల బెడదతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ఇప్పటికైనా



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మా గ్రామం పై ప్రత్యేక చొరవచూపి,క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఇందుకు గల కారణాలను తెలుసుకొని సంబంధికులపై చర్యలు చేపట్టాలని,ప్రకృతి సిద్ధమైన లోట్లవాగులోకి నిర్మించిన మురుగు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తొలగించాలని,ఆర్ అండ్ బి రోడ్డును ఆనుకొనివున్న బచ్చన్నకుంటకు ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఓపెన్ డ్రైనేజీ నిర్మాణమే ఉత్తమం:**

..........కె.అనిత,గ్రామపంచాయతీ కార్యదర్శి

గత ఐదు సంవత్సరాల క్రితం దాదాపు 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఊరికి కిలోమీటర్ దూరంలో ఉన్న లొట్ల



వాగులోకి ఫీటు సైజులో పైపులైన్ వేశారు.ఊరి జనాభా పెద్ద సంఖ్యలో ఉండడం వలన ఊరికి సంబంధించిన మురుగు కాలువల్లో ప్లాస్టిక్ బాటిల్స్,చెత్తాచెదారం,ముంజలు,పనికి రాని వస్తు వు లను ప్రజలు పడేయడంవల్ల మురుగునీరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ జామ్ అవుతుంది.అలాగే పైప్‌లైన్ లోపలి భాగంలో సిమెంటు కాంక్రీట్‌తో వేసిన బెడ్ మురికి నీరు ప్రవాహంతో కొట్టుకు పోయింది.15 రోజులకు 10 సార్లు మా గ్రామ పంచాయతీ సిబ్బందితో క్లీన్ చేస్తున్నాము. అయినా సమస్య పరిష్కారం కావడం లేదు.ఓపెన్ డ్రైనేజీ అయితే బాగుంటుంది.




## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి....



చండూరు,మే20,ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతులను వరి ధాన్యం కొనుగోలు చేయక తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రెండునెలలుగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.పండించిన పంట అకాల వర్షాలకు తడిస్తే తమ పరిస్థితి ఏంటని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామని గొప్పలు చెబుతుంది కానీ ఎక్కడ చూసినా ధాన్యం ఐకేపీ సెంటర్‌లో కనిపిస్తుందని,క్షేత్రస్థాయిలో కొనుగోలులో విఫలం చెందారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ఏ విధంగా పట్టించుకుంటున్నదో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని చూస్తే అర్థమవుతుందని అన్నారు.తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో సరిపడా లారీలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి,రైతులను ఆదుకోవాలని అన్నారు.

## 108 వాహనంలో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం



మునుగోడు,మే.20,ప్రభాతవార్త: అంబులెన్స్‌లో గర్భిణీ పండంటి మగ బిడ్డకి జన్మనిచ్చిన ఘటన బుధవారం మునుగోడు మండలంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే గుండ్లోరి గూడెం గ్రామానికి చెందిన జంగ్లీ విజయలక్ష్మికి పురిటి నొప్పులు రావడంతో రాత్రి సమయంలో గర్భిణి కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు.సమాచారమందుకున్న 108 సిబ్బంది ఈఎంటి గుంటి రమేష్,పైలెట్ ఎస్కే మునీర్ 108 ఎమర్జెన్సీ అంబులెన్స్ గుండ్లోరి గూడెం గ్రామానికి చేరుకొని గర్భిణీని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో పురిటి నొప్పులు అధికంగా రావడంతో అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం చేశారు.విజయలక్ష్మి పండంటి మగ బిడ్డకి జన్మనిచ్చింది.అనంతరం వారిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు పరీక్షించి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.గర్భిణీకి నార్మల్ డెలివరీ చేసిన 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గుంటి రమేష్,పైలెట్ మునీర్‌ను కుటుంబ సభ్యులు,పలువురు అభినందించారు.

## లక్ష్మయ్య జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్..



చండూరు,మే20,ప్రభాతవార్త: చండూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తోకల లక్ష్మయ్య జ్ఞాపకార్థం కింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ని బుధవారం మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గండూరి నగేష్,కారింగు యాదయ్య, మాధగోని ఆంజనేయులు,నక్కపోతు సురేష్,కరాటే మాస్టర్ రవి,నల్లగంటి రమేష్, రామగిరి మోహన్,సుంకోజు శ్రీను,సోమ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం...

చండూరు,మే20,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో మెడికల్ షాపుల బంద్ విజయవంతం అయ్యింది.దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బందుకు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మెడికల్ షాపుల బందు చేపట్టినట్లు మెడికల్ షాప్ యజమానుల సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ చంద్రశేఖర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆన్లైన్‌లో మందుల అమ్మకాలు నిషేధించాలన్నారు.డిస్కౌంట్ ఆశ చూపి నాసిరకం మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యలకు ఇబ్బందులు కలిగించవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలగోని వెంకన్న,నాగిళ్ల స్వామి,కలెట్ల రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సు ఏర్పాటు చేయాలి

చండూరు,మే20,ప్రభాతవార్త: దేవరకొండ నుండి చండూరు మీదుగా నల్లగొండకు ఆర్టిసి బస్సు ఏర్పాటు చేయాలని కళ్లెం సురేందర్ రెడ్డి కోరారు.గత నెల రోజుల నుండి బస్సు నిలిపివేయడంతో విద్యార్థులు,వృద్ధులు,చిన్న పిల్లల తల్లులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వేదన వ్యక్తం చేశారు.తక్షణమే దేవరకొండ నుండి చండూరు మీదుగా నల్లగొండకు బస్సులు నడపాలని కోరారు.

## దేవస్థాన వేద పండితులు వేణుగోపాలాచార్యులు మృతి



యాదగిరిగుట్ట మే 20, (ప్రభాత వార్త ): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో గత 30 సంవత్సరాలుగా వేద పండితులుగా విధులు నిర్వహిస్తున్న కొడకండ్ల వేణుగోపాల ఆచార్యులు ( 58) బుధవారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. బుధవారం ఉదయం విధులు యధావిధిగా నిర్వహించి ఇంటికి వెళ్ళగానే చాతిలో నొప్పి వచ్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే భువనగిరి ఆసుపత్రికి చేరుకునే దారి మధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈయన మరణం దేవస్థా నానికి తీరనిలోటు అని దేవస్థానానికి ఈవో భవాని శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# రోడ్డుపైనే చేపల విక్రయాలు.. ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని జీవనం..

## డిండి ప్రాజెక్టు కట్ట వద్ద నిత్యం వాహనాల రద్దీ..

డిండి, మే 20, ప్రభాతవార్త,

జీవనోపాధి కోసం రోడ్డు పక్కన చేపలు అమ్ముకుంటూ.. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక ముప్పై కుటుంబాలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నాయి. డిండి ప్రాజెక్టు కట్ట ప్రక్కనే సుమారు 30 కుటుంబాలు చేపల విక్రయాల ద్వారా జీవనం సాగిస్తున్నాయి. అయితే, హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి765 పై ఉన్న ఈ ప్రాంతం నిత్యం వందలాది వాహనాలతో అత్యంత రద్దీగా ఉంటుంది. శ్రీశైలం వెళ్లే భక్తులు, పర్యాటకులు ప్రాజెక్టును చూసేందుకు, చేపలు కొనుగోలు చేసేందుకు తమ కార్లు, బైకులను రోడ్డుపైనే నిలుపుతున్నారు. ఒకవైపు వేగంగా దూసుకొచ్చే వాహనాలు,





మరోవైపు రోడ్డుపైనే ఆగుతున్న పర్యాటకుల వెహికల్స్ తో ఇక్కడ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీనివల్ల అటు కస్టమర్లు, ఇటు స్థానిక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో తప్పిన పెద్ద ప్రమాదాలు.. వాహనాల రద్దీ విపరీతంగా పెరగడం వల్ల గతంలో కూడా ఇక్కడ రెండు, మూడు సార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగకపోయినప్పటికీ, ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన వ్యాపారాలు చేయడం తమకు కూడా క్షేమకరం కాదని, తమ కోసం ఒక ప్రత్యేక చేపల మార్కెట్ సముదాయాన్ని కేటాయిస్తే అక్కడికి వెళ్లిపోతామని స్థానిక విక్రయదారులు స్పష్టం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, ప్రమాదాలు జరగకముందే డిండి ప్రాజెక్టు కట్ట వద్ద ఉన్న చేపల వ్యాపారులకు శాశ్వత మార్కెట్ కేటాయించాలని, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.




## నవ్య మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 20



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చెర్వుగట్టుకు చెందిన గడుసు శ్రీనివాస్ రెడ్డి కుమార్తె నవ్య మృతి మృతి చెందిన విషాదకర సంఘటన చోటు చేసుకోవడం అందరికీ విధితమే. ఈ నేపథ్యంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య నవ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, మేకల రాజిరెడ్డి, ఖమ్మంపాటి వెంకటయ్య ఉన్నారు.

## రాజకీయ కక్షసాధింపు.. బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల వేధింపులు

### చిరుమర్తి లింగయ్య ఫైర్



నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 20

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై, బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణ లకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన నిరాధార ఆరోపణలకు, వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ సోషల్ మీడియాలో స్పందించిన తన వ్యక్తిగత సహాయకుడు సందీప్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం, రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు. సోషల్ మీడియాలో మొదటగా అసభ్యకర వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా, వాటికి సమాధానం ఇచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలనే లక్ష్యంగా చేసుకోవడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ఒత్తిడితోనే బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచే హక్కు ఉందని, రాజకీయంగా ఎదుర్కోలేక పోలీసులను అడ్డుపెట్టుకుని భయపెట్టే ప్రయత్నాలు మాను కోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకుని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ సమస్యకు వెంటనే పరిష్కారం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 20

గ్రామంలోని ప్రజలకు ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తిన నేనున్నానంటూ ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తూ అందరి మన్ననలను పొందుతున్న సర్పంచ్ జేరిపోతుల భరత్, ప్రజా సమస్య పరిష్కారంలో మరో ముందడుగు వేశారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ సమస్యలను, వేసవికాలం రాకముందే మంచినీటి సమస్యలు ఎత్తకుండా తగిన చర్యలు తీసుకోవడం, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ అందరివాడే గ్రామ ప్రథమ పౌరుడి బాధ్యతలను అత్యుత్తమంగా నెరవేరుస్తున్నారు. 12వ వార్డులో డ్రైనేజీ పైప్‌లైన్ దెబ్బతినడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సర్పంచ్ భరత్ కుమార్ వెంటనే మరమ్మతు పనులను ప్రారంభించారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను తక్షణమే మరమ్మతు చేస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ సర్పంచ్ భరత్ కుమార్ తీసుకున్న తక్షణ చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ సభ్యుడు బోయపల్లి శ్రవణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి సిహెచ్. రవికుమార్, తిరుగుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



కట్టంగూర్, మే 20, ప్రభాతవార్త,

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సమాజంలో అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్ కొనియాడారు. లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీపాద రామకృష్ణ చారి రమ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని, క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కట్టంగూర్ ఘనంగా అన్నదానం నిర్వహించారు. పండగలు, శుభకార్యాల సందర్భాల్లో ఆడంబరాలకు పోకుండా, ఇలా పేదలకు అన్నదానం చేయడం ద్వారా లయన్స్ క్లబ్ సభ్యులు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నారని ప్రశంసించారుా సుమారు 300 మందికి పైగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, చిక్కు శేఖర్, కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు గోశిక ఉమాపతి, రాపోలు వెంకటేశ్వర్లు, ఆకుల సోమేశ్వర్, మన్నెం అంజయ్య, జెల్లా అశోక్, బొడ్డుపల్లి వెంకన్న, కొల్లు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిరోధక విస్తృత తనిఖీలు

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 20

నార్కెట్పల్లి టౌన్ పరిధిలో స్థానిక ఎస్సై పి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిం చారు. హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో నుంచి ప్రత్యేకంగా శిక్షణ పొందిన గంజాయి గుర్తింపు శునకం సహాయంతో బస్టాండ్, పాన్ షాపులు మరియు యువత అధికంగా సంచరించే ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులను పరిశీలిస్తూ మాదకద్ర వ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టే దిశగా చర్యలు తీసుకున్నారు. అలాగే ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి అవగాహన నిర్వహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనేపోలీసులకుసమాచారంఅందించాలని సూచించారు.



## బంధు ప్రశాంతం

నార్కెట్ పల్లి, ప్రభాతవార్త మే 20

ఆన్లైన్ ద్వారా మందుల అమ్మకాలు కనుగోలు సాగించే విధానానికి నిరసనగా బుధవారం నార్కెట్ పల్లిలోని మందుల దుకాణాల బందు విజయవంతం అయ్యింది. మండల మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సరాబు శీనువాసు మాట్లాడుతూ ఆన్లైన్లో మందుల క్రయవిక్రయాల వలన విచ్చలవిడిగా నిషా, నిద్ర మాత్రలతో యువతకు భారీ నష్టం కలుగుతుందని, క్వాలిఫైడ్ డాక్టర్ ని సంప్రదించకుండా పరిమితి లేని మందులు వాడడం వల్ల ప్రజల ఆరోగ్యమునకు నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. గర్దాసు వెంకటేశ్వర్లు, రామోజు నాగ చారి, కొంపెల్లి లక్ష్మణ్, మిరియాల నగేష్, సైదులు, చంద్రగిరి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## భూకంపాలు, వడగాల్పుల నిర్వహణపై క్యాడెట్లకు శిక్షణ.

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 20

యువ ఆపదమిత్ర శిక్షణ కార్యక్రమంలో భూకంపాలు, చల్లగాలులు, వడగాల్పుల నిర్వహణలో యువ ఆపద మిత్ర క్యాడెట్ల పాత్ర, కావలసిన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్ మరియు జిల్లా విపత్తుల నిర్వహణ అధికారులు, 31 వ బెటాలియన్ అధికారుల ప్రసంగాల అనంతరం మాక్ డ్రిల్ నిర్వహించారు. హరికృష్ణ మాట్లాడుతూ దక్కన్ పీఠభూమి, భూకంపాలు అధికంగా సంభవించే లక్షణాలు కలవని ఆకస్మిక వరదలు, వడగాల్పులు సైతం అనేక ప్రాణాలను హరించే ప్రమాదం ఉందని ఆయా సమయాలలో ప్రజలను సమాయత్త పరచడం, త్వరితగతిన ప్రాణాలను రక్షించే కార్యక్రమంలో ఎన్సిసి క్యాడేట్లు ముందుండాలని అన్నారు. ఆయా విపత్తుల సమయంలో వారు తీసుకోవలసిన చర్యలు పై క్యాడేట్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో 31 బెటాలియన్ అధికారులు శశిధర్ రావు, మాధవరావు, కొమ్ము మల్లయ్య, డా మచ్చేందర్ పాల్గొన్నారు.

## నవ్య కుటుంబాన్ని పరామర్శించిన మల్లికార్జున్ రెడ్డి.

.. నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 20



ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన చెరువుగట్టు గ్రామానికి చెందిన గడుసు నవ్య తల్లిదండ్రులను నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు నిమిత్తం అమెరికాల విద్యను అభ్యసిస్తూ ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని, కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, సాధ్యమైనంత త్వరలో నవ్య భౌతికకాయాన్ని భారతదేశం తీసుకొచ్చే విధంగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన వెంట చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మిర్యాల రమేష్, కొమ్ము అశోక్, చీర శంకర్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మెడికల్ షాపుల బంద్

చిట్యాల, మే 20, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలని, నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్ చేపట్టారు. అలాగే మందుల అక్రమ అమ్మకాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లపై నియంత్రణ తీసుకురావాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నకిలీ మందుల విక్రయాలను పూర్తిగా నివారించాలని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణం, మండల వ్యాప్తంగా మెడికల్ షాపులు మూసివేసి బంద్ పాటించారు. పట్టణంలో బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు వల్లపు నరేందర్, గౌరవ అధ్యక్షుడు అంతటి అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు ఏనుగు శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కైరం కొండభాస్కర్, సభ్యులు ఎస్. వెంకన్న, అంతటి స్వామి, నవీన్ రెడ్డి, గంజి శ్రీనివాస్, గంజి గోవర్ధన్, శ్రీశైలం, లింగస్వామి, నగేష్, భరత్, అరుణ్ కుమార్, రాజశేఖర్, వెంకటేశం, విక్రమ్, పాషా, రాకేష్ గౌడ్, మధు, దుర్గయ్య, మెహర్ బాబు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బీబీనగర్, మే 20 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని గోకుల్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా ఉన్న సమస్యను ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నరసింహరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎర్రం మనోహర్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, వార్డ్ సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, ఆకుల దివ్య సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ



నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్, సోమ ముత్యాలు, ఓవల్ దాస్ వీరేశం,రొడ్డ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు సామల వేణు, టంటం రఘు, పంజాల సదానంద గౌడ్, గోల్కొండ నరేష్, గోల్కొండ మహేష్, కాలనీవాసులు పాల్గొన్నారు

# రోడ్డు పనులు పూర్తి చేసి బస్సు సౌకర్యం కల్పించాలి

**ఏఐఎస్ఎఫ్, వీజేఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**అడ్డగూడూరు, మే 20 (ప్రభాత వార్త):**



గురజాల నుండి జానకీపురం వరకు శంకుస్థాపన చేసి మధ్యలోనే నిలిపివేసిన బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి, నకిరేకల్ టు మోత్కూర్ వయా అడ్డగూడూరు మండల కేంద్రం మీదగా ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, వీజేఎస్ ఆధ్వర్యంలో బుధవారం మానేయకుంట ఎక్స్ రోడ్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ.. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత ప్రాంతాలను అనుసంధానం చేసే ఈ ప్రధాన రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని రోడ్డు పనులు పూర్తి చేసి మోత్కూర్-నకిరేకల్ వయా అడ్డగూడూరు రూట్లో బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీజేఎస్ ఓయూ అధ్యక్షుడు చెరుకు శివరాజ్ మాట్లాడుతూ.. రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే వెల్దేవి, గట్టుసింగారం, మానాయికుంట గ్రామాల ప్రజలను ఏకం చేసి విడతల వారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాకు బీఆర్ఎస్వీ నాయకులు మేడబోయిన రాజు, బోయినపల్లి అఖిల్ మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీకుమార్, ఉప్పల వంశీ, నిఖిల్, వీజేఎస్ నాయకులు నాని, శశికాంత్, గ్రామస్తులు సత్తయ్య, విజయ్‌కుమార్, బాబు, లచ్చయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతులకు శాపంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

**బీబీనగర్, మే 20 ప్రభాతవార్త**
:ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి లు అన్నారు. మండలంలోని నెమరగొముల, కొండమడుగు, పడమ టి సోమారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెల రోజులు గడిచిన అధికారులు కాంటలు వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి కొనుగోలు కేంద్రాల్లో రైతులు గోసపడుతున్నారని అన్నారు. పంటను కాపాడేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులు కంటే, ధాన్యాన్ని అమ్ముకునేందుకే ఎక్కువ కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు వస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు బీఆర్ఎస్ ప్రభుత్వం లో లేవని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగక ముందు ఉన్న రైతు కష్టాలు తిరిగి ఇప్పుడు మళ్లీ ఈ రెండు సంవత్సరాల్లో వచ్చాయని అన్నారు. ఎ గ్రేడ్ ఉన్నదాన్ని బి గ్రేడ్ ఉన్నాయని చెప్పి రైతులను మోసం చేస్తున్నప్పటికీ, కనీసం కొనుగోలు కూడా చేయడం లేదని అన్నారు. రైస్ మిల్లర్లతో లోపాయి కారి ఒప్పందం చేసుకొని రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని చెప్పడం, ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రభుత్వ



అధికారులు, అధికార పార్టీ నాయకులు చెబుతున్నట్లుగా క్షేత్రస్థాయిలో లేదని, లారీలు రావడం లేదు, ధాన్యం పోవడం లేదని రైతులు వాపోతున్నారని తెలిపారు. ఎక్కడ కూడా 10 శాతం కుప్పలు మాత్రమే కాంటలు అయ్యాయని, ఇంకా 90 కుప్పలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. రైతు ప్రభుత్వం అని చెప్పడం కాదు రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఇప్పటికైనా రైతులు పండిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మల్లగారి శ్రీనివాస్ గుప్త, పిట్టల అశోక్, బద్దం అంజయ్య, ఆల్వా మోహన్ రెడ్డి, సంకూరి నాగరాజు, చీర ఐలయ్య, శ్రీధర్ గౌడ్, సిహెచ్. గోపాల్, జక్కి నగేష్, మంచాల అనిల్ తదితరులు పాల్గొన్నారు




# బాలాజీ విజ్ఞాన మందిరం కరస్పాండెంట్ లోడి స్వామి గౌడ్ ఘనంగా 24వ వర్ధంతి

**ఆత్మకూర్ ఎం మే 20 ప్రభాతవార్త**



ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు లోడి స్వామి గౌడ్ బాలాజీ విజ్ఞాన మందిరం పాఠశాల కరస్పాండెంట్ 24వ వర్ధంతి సందర్భంగా అంగడి ఆవరణలో స్థూపానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు విద్యార్థినిలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎం మొట్టమొదటగా ప్రైవేటు పాఠశాల స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కీర్తిశేషులు లోడి స్వామి కి పేరు దక్కిందని సర్పంచ్ బి సు ధనలక్ష్మి చందర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్ ఎస్ఐ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, అఖిలపక్ష పార్టీల నాయకులు బి సు చందర్ గౌడ్, జన్నాయి కోడె నగేష్, కోరే భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, యాసబుచ్చిరెడ్డి, బొబ్బల పద్మా రెడ్డి ,పంజాల నరసయ్య గౌడ్ ,నాతి రాజు గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, కుటుంబ సభ్యులు లోడి శ్రీనివాస్ గౌడ్ , లోడి భాస్కర్ గౌడ్, రిటైర్డ్ ఆర్మీ లోడి రామకృష్ణ గౌడ్, దంతూరి శ్రీశైలం గౌడ్, దేవేందర్ గౌడ్, లోడి అంజమ్మ ,సుగుణమ్మ, దంతూరి సుమలత, శ్రీలత, మమత ,తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏల డిమాండ్ల సాధనకు నిరసన



**అడ్డగూడూరు, మే 20 (ప్రభాతవార్త)**
:వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయం ఎదుట వీవోఏలు ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, అర్హత ఉన్న వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే 58 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వీవోఏలకు ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించడంతో పాటు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు భాగ్యలక్ష్మి, మాగ్దలీనా, సుమలత, ఎల్లయ్య, సుజాత, యాకమ్మ, సుజాత, మంగతాయారు, జ్యోతి, శ్రీవాణి, నర్సయ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆలేరు కాంగ్రెస్‌లో సంస్థాగత కసరత్తు

**మండల, పట్టణ కమిటీలకు కొత్త అధ్యక్షుల నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**
ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించింది. నియోజకవర్గ పరిధిలోని మండలాలు, పట్టణాలకు నూతన పార్టీ కమిటీ అధ్యక్షులను నియమిస్తూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారిక నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలు, పట్టణాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించారు. ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల సత్యనారాయణను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ప్రత్యేక నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియమితులైన వారిలో బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా చీర సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షునిగా దిరావత్ శంకర్ నాయక్, రాజాపేట మండల అధ్యక్షునిగా బూడిద పెంటయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా మంగ సత్యనారాయణ, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షునిగా ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఆలేరు మండల అధ్యక్షునిగా గంధమల్ల అశోక్, మోటకొండూరు మండల అధ్యక్షునిగా గంగాపురం మల్లేష్, గుండాల మండల అధ్యక్షునిగా ఇమ్మిడి దశరథ గుప్తా, ఆత్మకూరు మండల అధ్యక్షునిగా కందడి అనంతరెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షునిగా కట్టేగొమ్ముల సాగర్‌రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంలో నూతన కమిటీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు నిబద్ధతతో పనిచేసి ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే, ఎంపీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మెడికల్ షాపుల బంద్ విజయవంతం

## అధ్యక్షులు గోవర్ధన్

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త

ఆన్లైన్ లో మందుల విక్రయాలు నిషేదించాలని డిమాండ్ చేస్తు ఆల్ ఇండియా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం మిర్యాలగూడలో చేపట్టిన మెడికల్ షాపుల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ది తెలంగాణ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పట్టణంలోని మెడికల్ షాపులు బంద్ చేయించి ర్యాలీగా వెళ్లి ఆర్డివో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు కే. గోవర్ధన్ మాట్లాడుతూ ఆన్లైన్ లో మందుల విక్రయాలతో పాటు డిస్కౌంట్ లు నిషేదించడంతో పాటు జీ ఎస్ ఆర్



220(ఈ), 817 (ఈ)లను ఉపసంహరించుకోవాలని, ఏఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ లను నియంత్రించడం తో పాటు ప్రజారోగ్యంతో పాటు వ్యాపారుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సీ హెచ్ శ్రీనివాస్,కార్యదర్శి కే. శ్రీధర్, కోశాధికారి ఎన్. నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ రషీద్, గౌరవ అధ్యక్షులు ఎం .ప్రకాష్, కరుణాకర్, శ్యామ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, లింగయ్య, భాస్కర్, లక్ష్మణ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# రైస్ మిల్లులు తనిఖీ చేసిన ఆర్డీవో రమణారెడ్డి



మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త

రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డివో రమణారెడ్డి ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ, వేములపల్లి మండలాల పరిధిలో ఉన్న పలు రైస్ మిల్లుల్లో దిగుమతులు సాగుతున్న తీరును నేరుగా పరిశీలించి మాట్లాడారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకు పోకుండా మిల్లర్లు వేగంగా దిగుమతులు చేసుకోవాలన్నారు. అవసరం అయితే ప్రొక్యూర్ మెంట్ లేని ఇతర మిల్లుల కూలీల సహాయం తీసుకోవాలన్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులకు మిల్లర్లు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరిత గతిన ఐకేపీ ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు

# రోడ్డు మధ్యలో కరెంటు స్థంభాలు

మాడుగులపల్లి, మే 20 ప్రభాత వార్త



అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం ఈ విద్యుత్ స్థంభం, మండలంలోని గజలపురం గ్రామంలో ఇటీవల గ్రామ అభివృద్ధి లో భాగంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో , గ్రామంలో అనేక చోట్ల, ఇలా రోడ్ల మధ్యలోనే అస్త వ్యస్తంగా, రోడ్లకు మధ్యలోనే, విద్యుత్ స్థంబాలు ఉన్నప్పటికీ వాటిని తొలగించి సరైన పద్దతిలో ఏర్పాటు చేయకుండా,సీసీ రోడ్లు నిర్మాణం చేయడం వలన వాహన దారులకు, చిన్న పిల్లలకు, వృద్దులకు రాత్రి పూట స్థంబానికి తగిలి ప్రమాదాల భారిన పడే అవకాశం ఉందని,ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే బుక్ లెట్ ను సిఐటియు అనుబంధ ఎస్.డబ్ల్యూ. ఎఫ్ నాయకులు బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో విలీనం కంటే ముందు ఉన్నటువంటి పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. విలీనం సమయంలో కార్మికులకు సర్వీసు కండిషన్ల, జీతభత్యాలలో ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన విధంగా విధానాలు రూపొందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిపో సెక్రెటరీ పగిళ్ల కృష్ణయ్య, నాయకులు రాములు,బాలయ్య. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర, మే 20 ప్రభాత వార్త



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీదేవి, పిఎసిఎస్ చైర్మన్ గుంటుక వెంక రెడ్డి, సర్పంచ్ అయితే గోని వెంకటయ్య గౌడ్, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు

# సంజీవరెడ్డి సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త:



ప్రజా ప్రతినిధిగా గ్రామానికి సేవలు అందించి రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేసి ఆజాతశత్రువుగా నిలిచిన మాజీ సర్పంచ్ మైనం సంజీవరెడ్డి సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తగూడెం మాజీ సర్పంచ్ మైనం సంజీవరెడ్డి అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసేందుకు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చి వారికి మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నారు. మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంజీవరెడ్డి మృతి తనకు వ్యక్తి గతంగా తీరనిలోటని ఆయన ఆశయ సాధనకు అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎండి యూసు ఫ్, మట్టపల్లి సైదులుయాదవ్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, హాథీరాం నాయక్, సర్పంచి పీసీకే ప్రసాద్, సోము సైదిరెడ్డి, మహమూద్, ఆలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మద్దెల విక్టర్, పాండు రంగారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# జూన్ 2న తెలంగాణ రాష్ట్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త



జూన్ 2 తెలంగాణ రాష్ట్ర సాధన దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించాలని ఉద్యమకారులు నిర్ణయించారు. ఉద్యమ తీరుపై చాయ్ పే చ ర్చతొలి, మలి దశ ఉద్యమంతోనే తెలంగాణ సాధన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తీరు మలి దశ ఉద్యమంలో జరిగిన కార్యక్రమాలపై బుధవారం సాయంత్రం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు ఇందిరా క్యాంటీన్ వద్ద జరిగింది. ఉద్యమకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, సీనియర్ జర్నలిస్టు ఖాజాహామీదుద్దీన్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, తొలి దశ తెలంగాణ ఉద్యమ సంఘం అధ్యక్షులు లింగయ్యలు అన్నారు. రాష్ట్ర ఏర్పాటు రోజైనా ఉద్యమకారులను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన వారికి మొదటి ప్రాధాన్యత జైలు పాలైన వారికి రెండో ప్రాధాన్యత ఇచ్చి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు, ఆర్టీసీ నాయకులు ఎండి.ఇక్బాల్, కిషోర్, డైమండ్ చిన్న, గంధం సైదులు, చిదళ్ళ సత్యనారాయణ, వేముల లింగయ్య, వరగాని కృష్ణమూర్తి, తడకమళ్ళ విజయకుమార్, మన్నెం లక్ష్మయ్య, కుక్కడపు మల్లయ్య, చిట్టిపోలు లింగయ్య, జయరాజు, రాపోలు పరమేష్, ఈశ్వరాచారి పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త




మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని, పట్టణ అధ్యక్షులు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రోగులకు అల్పాహార వితరణ పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యత పేద వారి ఆకలి తీర్చడంలో ఉండే సంతోషం అమూల్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస (డైమండ్), లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.యం నాయుడు, జెడ్.సి. యనగండ్ల లింగయ్య , భాస్కర క్లబ్ సీనియర్ లయన్ లీడర్స్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి , కర్ర రాంరెడ్డి, అభిమానులు బంటు రాజు, సమ్మెట ఉంపేందర్, ధర్మతేజ, శివ శంకర్, మహేందర్, నారి, రాము, శివ, శ్రీకాంత్, నీరుడు రాంబాబు, మనోహర్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు, మే 20 (ప్రభాత వార్త):



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి జన్మదిన వేడుకలు బుధవారం మండలంలోని కొండంపేటలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు టీపీసీసీ నాయకులైన చిరంజీవిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా చిరంజీవి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్లో ఎమ్మెల్యే మందుల సామేలు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం కొండంపేటలోని ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# పెంచికల్ దిన్నెలో బడిబాట ర్యాలీ

**నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో బుధవారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాస రావు



మాట్లాడుతూజి ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య అందిస్తామనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామనీ, కర్యులర్ అంశాలతో పాటు, కంప్యూటర్ విద్య, రోబోటిక్స్, ఒరిగామి, క్రాఫ్ట్, క్రీడలు, తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామనీ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, లతోపాటుగా, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉదయం రాగిజావ, వారానికి మూడుసార్లు కోడిగుడ్లతో కూడిన పౌష్టికాహారం అందిస్తామనీ, విశాలమైన తరగతి గదులు, పెద్ద ఆటస్థలం, డిజిటల్ విద్య, తో పాటు మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు, కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం చేశారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుల లలిత, వార్డు సభ్యులు పారుపల్లి జగదీష్, కోటమర్తి రేణుక, అరబండి రామచంద్రయ్య కనకదుర్గ ట్రస్ట్ చైర్మన్ వల్లంశట్ల లచ్చయ్య, ఊటుకూరి సైదులు, కొత్తపల్లి సైదులు, అలవాల శ్రీధర్, అలవాల రమేష్, కోటమర్తి నాగేష్ , సిరికొండ రామకృష్ణ, పగిడి సంపత్, పసుపులేటి నరసింహారావు, కొత్త నాగయ్య, సిద్ధపంగ సోమయ్య, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, గోపయ్య, అనిల్ కుమార్, సైదులు, ఏసు పాదం, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ సైదిరెడ్డికి సన్మానం

**నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త**

నేరేడుచర్ల ఎస్ ఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టినఎ. సైదిరెడ్డి ని బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువాలతో




ఘనంగా సన్మానించారు, ఎస్ ఐ ని సన్మానించిన వారిలో తెలుగుదేశం పార్టీ పట్టణ, మండలఅధ్యక్షులు పొనుగోటి జంగారావు , ఇంజమూరు వెం కటయ్య,పట్టణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు చందమళ్ళ వెం కన్న , పచ్చిపాల వెంకన్న యాదవ్ టి ఎన్ టి యు సి నాయకులు బెజ్జం నాగయ్య వలికి లక్ష్మయ్య పాశం ప్రకాశ్ బానోతు రమేష్ పాల్గొన్నారు.

# డిజిటల్ హెల్త్ కార్డుల మంజూరు నిర్ణయం పట్ల హర్షం

**హుజూర్ నగర్ టౌన్, మే 20, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లకు డిజిటల్ హెల్త్ కార్డులు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హుజూర్ నగర్ మండలం ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శు లు చెన్న సైదులు, కొప్పుల వీరారెడ్డి లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బుధవారం ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మాట ప్రకారం విధి విధానాలు వెంటనే రూపొందించి ఆర్థిక శాఖతో ఉత్తర్వులు జారీ చేయించినందుకు వారు కృత జ్ఞతలు తెలిపారు. కాగా ఈ కార్డుల జారీ కోసం ప్రభుత్వం సూచించిన వివరాలతో పెన్షనర్లు తమ వివరాలను సూచించిన వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈనెల 31 లోపు వివరాలను అప్లోడ్ చేయా లని ఉద్యోగులు ఉపాధ్యాయు లను పెన్షనర్లను వారు కోరారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలి పారేపల్లి శేఖర్ రావు

**గరిడేపల్లి, మే 20, ప్రభాతవార్త :**

పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పారేపల్లి శేఖర్ రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎమ్మెస్ భవన్లో బుధవారం జరిగిన సిపిఎం పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని




మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించి సామాన్యులపై భారం తగ్గించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతున్నప్పటికీ డీజిల్, పెట్రోల్ నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యులపై భారం వేస్తుందని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచకుండా, ఎన్నికల అనంతరం లీటరుకు ఐదు రూపాయల వరకు పెంచడంతో కేంద్ర ప్రభుత్వం నైజం ఏమిటో అర్థం అవుతుందని తెలిపారు. ఆదాని, అంబానీ లకు అనుకూలమయ్యే విధంగా చట్టాలు చేస్తూ పేదలపై అక్రస్ చూపిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడులు పెడుతూ ప్రపంచ బ్యాంకు కు వత్తాసు పలుకుతుందని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా 12 గంటల పని చేయాలని శ్రమ దోపిడీ చేస్తున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం పొదుపు చేయాలని ప్రజలకు చెబుతూ ప్రధానమంత్రి మాత్రం విదేశాలు తిరుగుతూ ఇప్పటికే రూపాయలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్, యానాల సోమయ్య, మాజీ ఎంపిటిసి సుశీల, దోసపాటి బిక్షం, శ్రీనివాస్, మీసాల మట్టయ్య, మండవ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం అందరి బాధ్యత

**హుజూర్ నగర్ రూరల్, మే 20, ప్రభాతవార్త:**

క్షయరహిత సమాజం కోసం అందరం కృషి చేయాలని సర్పంచ్ యరగాని రాధా నాగరాజు అన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బూరగడ్డ గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో బుధవారం క్షయ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు మాట్లాడుతూ 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గద్దం నాగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పద్మ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, యూనీస్ రాణి, కార్యదర్శి పద్మ, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# అర్హులైన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**గరిడేపల్లి, మే 20, ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గిరిజన తండాలలో ఉన్న అర్హులైన పేద గిరిజనులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ కోరారు. గరిడేపల్లి లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కాలం గడుపుతుందని అన్నారు. మండలంలోని పేద గిరిజనులను గుర్తించి వెంటనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రతి గిరిజన తండాకు 300 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అర్హులను గుర్తించి ఇండ్లు కేటాయించాలని ఆయన కోరారు.



# చిత్రలేఖనంపై విద్యార్థులకు శిక్ష

**నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న



వేసవి శిబిరంలో భాగంగా బుధవారం డ్రాయింగ్ మాస్టర్ జి. నగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులకు చిత్రలేఖనం ద్వారా అనేక ప్రయోజనాలు చేకూరుతాయని, బాల్యం నుంచే స్వేచ్ఛా యుత ఊహలకు పదను, సృజనాత్మకత, మెరుగైన ఏకాగ్రత, చేతివ్రాత నుంది ప్రావీణ్యం సమకూరు తుందన్నారు. చిత్రాలను గీయడంపై అభిరుచి పెంపొందడం ద్వారా ఫోన్, టీవల వంటి డిజిటల్ తెరలకు బానిసలు కాకుండా ఉండవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటి. రామ్మూర్తి, బాలు, సరస్వతి, సరిత తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శివపార్వతులకు పుష్పాభిషేకములు

**మేళ్ళచెరువు మే 20 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో బుధవారం శివయ్యస్వామివారి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భముగా శివపార్వతులకు పుష్పాభిషేకములు, కుంకు మార్చ నలు, ప్రత్యేక అర్చనలు, విశేషపూజలు, హారతులు, దైవనామ స్మరణభ జనాకార్యక్రమాలు గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మాలలో కార్యనిర్వ హణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంక పాక శివవిష్ణువర్ధనశర్మ, శివధను ంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారం అందజేత

యాదగిరిగుట్ట మే 20, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట డిపోలో జరిగిన "ప్రతిభా పురస్కారం" కార్యక్రమం లో యాదగిరిగుట్ట డిపో శిగిది ఉద్యోగుల పిల్లలలో అత్యధిక ప్రతిభ కనపరిచి, ఈ సంవత్సరం శిశిది లో 500 మార్కులకు పైగా సాధించిన ఉద్యోగుల పిల్లలకు, ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం లో 400, 900 మార్కులకు పైగా సాధించిన యాదగిరిగుట్ట డిపో ఉద్యోగుల పిల్లలకు రీజనల్ మేనేజర్ జానిరెడ్డి శాలువా, మెమెంటో లతో సత్కరించారు. విద్యార్థులు కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చదువును కొనసాగించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో విద్య చాలా విలువైందని ఆయన అన్నారు. విద్యార్థులు పోటీ తత్వంతో చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో ఎంతో ముందుకు వెళతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్, శ్రీ మురళీ కృష్ణ, గ్యారేజీ ఇన్‌చార్జ్ శ్రీ హనుమా నాయక్, కార్యక్రమాన్ని నిర్వహించిన గిబిశిశిగిది, యాదగిరిగుట్ట డిపో ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు డిపో ఉద్యోగులు అత్యధిక మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలు పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 990 మార్కులు సాధించిన వర్ష, 985 మార్కులు సాధించిన, భాను తేజ, ఇంటర్ ప్రధమ సంవత్సరం లో 464 మార్కులు సాధించిన శశాంక్ రెడ్డి, 461 మార్కులు సాధించిన డొంకేన నందిని మరియు శిశిది లో 582 మార్కులు సాధించిన సాహితి, 570 మార్కులు సాధించిన యంపల్ల రితిక లను అత్యధిక మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలను సత్కరించినారు.

## వర్తక సంఘం రద్దు చేయాలని కొబ్బరికాయల అమ్ముతూ నిరసనలు.

యాదగిరిగుట్ట మే 20, (ప్రభాత వార్త ):



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు కొండపైన కొబ్బరికాయలు అమ్ముతూ నిరసన వ్యక్తం చేశారు. కొండపైన ఆలయ అభివృద్ధి సమయంలో కొండపైనే తొలగించిన దుకాణాలను వర్తక సంఘం పేరుతో ఏర్పాటు చేసుకొని కొన్ని సంవత్సరాలుగా టెండర్లు వేయకుండా రెన్యువల్ చేసుకుంటున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తిష్ట వేసుకొని కొండపైన దుకాణాలు కొనసాగిస్తూ వర్తక సంఘం పేరిట దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. తక్షణమే వర్తక సంఘం పేరుతో నడుపు తున్న దుకాణాలను రద్దుచేసి టెండర్ల ద్వారా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మన గుడి మన వ్యాపారం పేరుతోయాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు కొండపైన కొబ్బరికాయలు అమ్ముతూ నిరసన చేపట్టిన కమిటీ సభ్యులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ముందుగా ఉదయం కొందరిని పోలీసులు ముందస్తు అరెస్టు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు ముక్కెర్ల వెంకటేష్ ఆరేస్వామి బండ రామస్వామి దండ బోయిన వీరేష్ బండి వాసు పల్లపు బాలయ్య కర్రె ప్రవీణ్ బండి అనిల్ కొన్నె సంజీవ గుండ్లపల్లి లింగం కల్వకొలను సతీష్ బండి అనిల్ బుగ్గ ఆంజనేయులు దొమ్మాట ప్రభాకర్ శ్రీకాంత్ గోపగాని ప్రసాద్ స్వర్గం నరేష్ సుదగాని శివ ఆవుల రాజు ముక్కెర్ల నరసింహ, మందోజ్ నరేష్ కర్రె శ్యామ్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ఆలేరు, మే 20 (ప్రభాతవార్త) :

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలేరు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్ కుమార్ అన్నారు. బుధవారం ఆలేరు మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఆలస్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించి, తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల శ్రమకు తగిన గౌరవం ఇవ్వడంతో పాటు, వారికి మద్దతు ధర అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువల ద్వారా చెరువులను నింపడానికి సర్వే నిర్వహించిన అధికారులు



తుర్కపల్లి, మే 20 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామం నుండి వెళ్తున్న కొండ పోచమ్మ కెనాల్ ద్వారా వచ్చే నీటిని కొండాపురం, తిరుమలపురం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లోని చెరువులను నింపడానికి శాశ్వత కాలువ ఏర్పాటు చేయుటకు బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వే పనులను కాంగ్రెస్ నాయకుడు దొనికేనా వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి ,ఉపసర్పంచ్ నూకల శ్రీను, వార్డు సభ్యులు చాడ కరుణాకర్ రెడ్డి ,వంగ కరుణాకర్ రెడ్డి, కొండాపురం శివరాత్రి జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, పుర్మని సందీప్, సింగం శ్రీనివాస్ ,గోనె గణేష్, సింగం ప్రభాకర్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శంకర్ నాయక్

తుర్కపల్లి, మే 20 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మూడవసారి ధనావత్ శంకర్ నాయక్ ను నియమించారు. ఈ సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు

## ఆవులకు పశుగ్రాసం అందజేత



యాదగిరిగుట్ట, మే 20 ప్రభాతవా

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గంగ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆవులకు పశుగ్రాసాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బీర్రు బాల మల్లయ్య మాట్లాడుతూ ఎండాకాలంలో ఆవులకు పశుగ్రాసం కొరత కారణంగా ఇబ్బందులు పడకుండా ట్రస్టు సహకారంతో పది మంది రైతు కుటుంబాల ఆవులకు 100 కట్టల సుమారు 15 వేల రూపాయల విలువ గల పశుగ్రాసాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. ట్రస్టు ద్వారా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వృద్ధులకు బెడ్ షీట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి బాణాల ప్రభులింగం ,ఉపసర్పంచ్ జిన్నా బాలరాజు, మత్స్యశాఖ గ్రామ అధ్యక్షుడు పుర్మా బాలయ్య, రైతులు పుచ్చుల మహేందర్ బరిగే మల్లేష్, పుట్ట మల్లేశం ,కర్రె శేఖర్, పాల్గొన్నారు

### పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆర్టిఐ కమిషనర్

తుర్కపల్లి ,మే 20 ప్రభాతవా

త్తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త బావి తండాకు చెందిన ధరావత్ బిచ్చు నాయక్ తండ్రి ధారావత్ భీక్య నాయక్ మరణించడంతో ఆయన పార్టీవ దేహానికి ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్ ,మాజీ సర్పంచులు బిచ్చు నాయక్ ,రామోజీ నాయక్ ,మాజీ ఉపసర్పంచ్ లు బొరెడ్డి ఉపేందర్ రెడ్డి, పత్తిపాటి రమణాకర్ రావు, మన్నే చంద్రమోళి పాల్గొన్నారు




## గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి శ్రీకారం

రాజాపేట మే 20 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ సమీపంలోని రామస్వామి గుట్ట వద్ద బుధవారం గిరి ప్రదక్షణ కార్యక్రమానికి శ్రీకారం చెప్పారు. ఆరుద్ర నక్షత్రం శుభ సందర్భంగా రాజాపేట మండలం రఘునాథపురం రామస్వామి గుట్ట గిరి ప్రదక్షిణం చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ఆరంభించారు. గిరి ప్రదక్షణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షణం ప్రతి ఆరుద్ర నక్షత్రంలో జరుగుతుందని, ఆసక్తిగల భక్తులు వచ్చి ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామి వారి శుభాశీస్సులు పొందాలని కోరారు. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

## మొక్కులు చెల్లించుకున్న మదర్ డైరీ డైరెక్టర్ సందిల

రాజాపేట మే 20 ప్రభాతవార్త



సంక్షోభంలో నుండి సంక్షేమం వైపు మదర్ డైరీ అడుగులు వేయాలని మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ కోరిన కోర్కెలు తీరడంతో బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నార్మల్ డైరీ ఆర్థిక సంక్షోభం లో గడిచిన కొద్ది కాలంగా అనేక విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న సందర్భంలో శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి పాదాల వద్ద ఫిబ్రవరి7 తేదీ న రాజాపేటకు చెందిన మదర్ డైరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్ వేడుకోవడం జరిగింది. డైరీ పైన కమ్ముకున్న నీలి నీడలు తొలగి పోవాలని రైతులకు రావాల్సిన బకాయి బిల్లు లు రావాలని, డైరీని నమ్ముకున్న కార్మికులకు న్యాయం జరగాలని కోరుకోవడం జరిగింది. స్వామి వారు కరుణించి ప్రభుత్వం ఎన్డీడీబీ తోఒప్పదం కుదుర్చుకోవడం తో తిరిగి నార్ములు డైరీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని సందిల భాస్కర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తల్లి లాంటి డైరీ కి పాలు పోసి డైరీ మనుగడకు సహకరించాలని సందిల భాస్కర్ గౌడ్ కోరారు. మొక్కుల చెల్లింపులో భాగంగా ఆయన రేణిగుంట పాల సొసైటీ చైర్మన్ పోసుకున్న మద్దతు కలిసి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మదర్ డైరీ పేరు మీద సువర్ణ పుష్పార్చన గోత్రనామార్తెలతో పూజలు జరిపారు. సంధిల భాస్కర్ గౌడ్ తలనీలాలు సమర్పించుకున్నారు.

## పదవిని తిరస్కరించిన బుడిగె పెంటయ్య గౌడ్

రాజాపేట, మే 20 ప్రభాతవా



రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని బుడిగే పెంటయ్య గౌడ్ తిరస్కరించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆలేరు నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పేర్లను నియమిస్తూ ప్రకటించి అధిష్టానానికి పంపనున్నట్లు ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రఘునాథపురం గ్రామానికి చెందిన బుడిగె పెంటయ్య గౌడ్ ను ప్రకటించగా మిగిలిన నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు నియామక పత్రాలు అందుకోగా, రాజపేట బుడిగ పెంటయ్య గౌడ్ మాత్రం హాజరు కాలేదు. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి తిరస్కరించినట్లు పలువురు భావిస్తున్నారు. దీంతో ఆలేరు నియోజకవర్గంలో, రాజపేట మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ తో పాటు మిగతా పార్టీలలో తీవ్ర చర్చ నెలకుంది.

# సూర్యాపేట వార్త



## చిన్న మధ్య తరహా వ్యాపారులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

**తిరుమలగిరి మే 20 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు మరియు యువతకు అనేక ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వల్ల బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు వ్యాపార అభివృద్ధికి సంబంధించిన అవకాశాలు పొందవచ్చని వివరించారు. ప్రతి అర్హత కలిగిన వ్యాపారి తప్పనిసరిగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రమేష్




నాయక్ , అసిస్టెంట్ కోఆర్డినేటర్ రేణుక పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే ఐ డి సి ఈడీసీ మేనేజర్ నరేశ్ అసిస్టెంట్ మేనేజర్ రాజు ప్రసాద్ పాల్గొని ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, అవసరమైన పత్రాలు మరియు ఆన్‌లైన్ నమోదు విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, చిన్న వ్యాపారులు, ఏ ఎల్ ఎఫ్ ఓ బి ఎస్ , ఆర్ పి ఎస్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉల్లాస్ కార్యక్రమం పై అవగాహన మరియు శిక్షణ

**తిరుమలగిరి మే 20 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉల్లాస్ కార్యక్రమం పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలన ప్రతి ఒక్కరి పై ఉందన్నారు ప్రాథమిక విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. సమాజంలో విద్యాపై అవగాహన పెంపొందించడంలో ఏ ఎల్ ఎఫ్ ఓ బి ఎస్ మరియు ఆర్ పి ఎస్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కోఆర్డినేటర్ రమేష్ నాయక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ రేణుక పాల్గొని కార్యక్రమ అమలు విధానం, లక్ష్యాలు మరియు ఫీల్డ్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. రిసోర్స్ పర్సన్లు పాల్గొని విద్య మరియు నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశాలు, నిరక్షరాస్యులను గుర్తించే విధానం, బోధన పద్ధతులు మరియు కార్యక్రమ నిర్వహణపై శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏ ఎల్ ఎఫ్ ఓబిఎస్ ఆర్ పి ఎస్ మహిళా సంఘాల సభ్యులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**తుంగతుర్తి. మే 20. ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25 న ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (టి యు సీ ఐ అనుబంధం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు సి ఐ డివిజన్ అధ్యక్షులు దర్శనం రమేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈనెల 25న వివిస్టి నుండి భారీ ప్రదర్శన, అనంతరం లేబర్ కార్యాలయం ముందు వేలాది మందితో ధర్నా నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని కోరినారు. ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనాయని ఆవేదన చెందారు. ఎలాంటి సౌకర్యాలు లేకుండా 60 సంవత్సరాలు భవన నిర్మాణంలో పని చేసిన కార్మికులకు 9వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 5 లక్షల రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరినారు. అదేవిధంగా కార్మికులపై పనిభారం మోపుతూ, కార్మికుల శ్రమను దోచుకొనుటకు తెచ్చిన 12 గంటల పని విధానం రద్దు చేస్తూ, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కార్మిక సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు కార్మిక లోకం ఉద్యమిస్తూనే ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపాక వీరయ్య, ఇరుగు ఉప్పలయ్య, ఉప్పుల మునెయ్య, గగనపల్లి ప్రదీప్, దర్శనం మణెమ్మ, వీరబోయిన నీలమ్మ తదితరులు పాల్గొన్నారు

## మహిళ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**సూర్యాపేట, మే 20 ప్రభాత వార్త:**

ఆస్తి కోసం స్వంత అక్కను దారుణంగా హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. సూర్యాపేట డీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్ ఎస్సై ఐలయ్యతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. ఆత్మకూరుఎస్ మండలం తుమ్మలపెనపహాడ్ గ్రామానికి చెందిన సురభి సైదులు, అతని అక్క సురభి అంజమ్మ మధ్య భూ వివాదాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కుటుంబ ఆస్తిలో 17 గుంటల భూమి రిజిస్ట్రేషన్ విషయంలో సైదులు కుటుంబం, అతని చెల్లెలు ఉమ కుటుంబం మధ్య కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ భూమి ఉమ పేరున రిజిస్ట్రేషన్ చేయాలని అంజమ్మ తన చెల్లెలుకు మద్దతుగా నిలవడంతో సైదులు కుటుంబంలో విభేదాలు మరింత పెరిగినట్లు పేర్కొన్నారు.. ఈ ఘటనపై ఆత్మకూరుఎస్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు సురభి సైదులు, అతని భార్య ధనలక్ష్మి, కుమారుడు శివతేజలను బృందావనపురం గ్రామంలోని కొండ భీమయ్య ఇంట్లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడు కొండ భీమయ్య ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడిని




త్వరలోనే అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన నిందితులు: సురభిసైదులు(45), తుమ్మలపెనపహాడ్ గ్రామం, సురభి ధనలక్ష్మి (40), సురభి శివతేజ (20), పరారీలో ఉన్న నిందితుడు: కొండ భీమయ్య(47), న్యాయవాది, బృందావనపురం గ్రామం, నడిగూడెం మండలం కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. భూమి, ఆస్తి తగాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, పెద్దల సమక్షంలో చర్చల ద్వారా సమస్యలకు ముగింపు పలకాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోలీసు దర్యాప్తులో నాణ్యత, వేగం పెరిగిందని, నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**నూతనకల్, ..మే 20 ప్రభాతవార్త**



మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సైదులు, దిండుగల బిక్షం లతో పాటు పలువురు నాయకులు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గాదరి కిషోర్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగిందని, అందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయని, అతి కొద్ది రోజులలోనే కాంగ్రెస్ పాలన పై ప్రజలకు నమ్మకం పోయిందని రానున్న రోజులలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, యడవల్లి సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్, మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి, కొప్పుల బాబు, మాజీ ఎంపీటీసీ ఏర్పుల నరేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సౌకర్యార్థం నాలాపై బ్రిడ్జిల నిర్మాణాలు

**మున్సిపల్ ఛైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి.**
**సూర్యాపేట, మే 20 (ప్రభాత వార్త) :**



ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించేందుకు నాలాపై బ్రిడ్జి కల్వర్టుల నిర్మాణ పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక వార్డు నెంబర్ 47లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న నాలాపై బ్రిడ్జి పనులను మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హన్మంతరెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలాపై తగిన సంఖ్యలో బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రజలతో పాటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు 60 ఫీట్ల రోడ్డునుంచి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నాలాపై రెండు బ్రిడ్జి కల్వర్టులను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ నిర్మాణాలతో ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్, 47వ వార్డు కౌన్సిలర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ సోమయ్య, కౌన్సిలర్లు కొణతం రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారూక్, గుణగంటి సతీష్, మున్సిపల్ ఏఈ రాజురెడ్డి, ఎండీ గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో మెడికల్ షాపులు బంద్

*నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త*

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపుమేరకు




దేశవ్యాప్త మెడికల్ షాప్ ల బందులో భాగంగా బుధవారం నేరేడుచర్లలో బంద్ చేశారు, ఆన్ లైన్ లో అక్రమ మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని, కోవిడ్ సమయంలో అత్యవసర నిబంధనలకు సంబంధించిన జి ఎస్ ఆర్ 220(ఇ)ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇ ఫార్మసీ నిబంధనలకు సంబంధించిన జి ఎస్ ఆర్ 217 ను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మెడికల్ షాప్ లను బందు చేశారు, మెడికల్ షాపులను బందు చేయడంతో అత్యవసరంగా మందులు అవసరమైన ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు

## క్రైస్తవ స్మశాన వాటిక పనుల పరిశీలన

*హుజూర్ నగర్ టౌన్, మే 20 ప్రభాతవార్త :*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో గల ఫణిగిరి రామస్వామి గుట్ట సమీపంలో నిర్మాణం చేస్తున్న క్రైస్తవ స్మశాన వాటిక చేస్తున్న పనులని బుధవారం హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



పరిశీలించారు. ఈ సందర్భంగా పన్నును పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు ఎంతో కాలంగా శ్మశాన వాటిక సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో రామస్వామి గట్టు వద్ద ఒక ఎకరం స్థలం కేటాయించడం తోపాటు స్మశాన వాటిక నిర్మాణం, అందులో వసతుల కోసం రూ 70 లక్షలు మంజూరు చేశారని తెలి పారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తున్నారని క్రైస్తవులకు స్మశాన వాటిక కేటాయించడం పట్ల దళిత క్రిస్టియన్ సంఘాలు సంతో షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ బి శ్రీనివాస్, ఏ ఈ వినోద్, కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి, పులిచింతల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పె క్టర్ అశోక్, నాయకులు శీలం శీను దగ్గుబాటి బాబురావు, పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బిషప్ గడ్డం డేవిడ్ రాజు నియోజకవర్గ పాస్టర్ చైర్మన్ తలకప్పల సుధాకర్ గుండు సామే లు క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గొ న్నారు

# కమిషనర్ ఆదేశాలకే తిరకాస్..!

**బాయిల్డ్ రైస్ లేకుండానే రా రైస్ ట్యాగింగ్**

**జనగామ అధికారుల నిర్వాకంపై విమర్శల వెల్లువ**

**రా రైస్ దించుకోం అంటున్న మిల్లర్లు**

**యాదాద్రిలో హమాలీల కొరతతో ధాన్యం నిలిచివేత**

**మిల్లుల వద్ద రోజుల తరబడి నిలిచిపోతున్న లారీలు**

**తూకం ధాన్యం ఎగుమతికి అధికారుల తంటాలుయాదాద్రి**

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా జనగామ జిల్లా అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది. బాయిల్డ్ రైస్ నిల్వ సామర్థ్యం లేని రైస్ మిల్లులకు రా రైస్ ట్యాగింగ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాలు రైతులు, మిల్లర్లు, రవాణాదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అధికారుల నిరక్ష్యంతో జిల్లాల మధ్య ధాన్యం రవాణా వ్యవస్థ గందరగోళంగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సివిల్ సప్లై కమిషనర్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, వాటిని పక్కనపెట్టి జనగామ జిల్లా అధికారులు రా రైస్ మిల్లులకు ట్యాగింగ్ చేయడంపై మిల్లర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తగిన నిల్వలు, యంత్రాంగం లేకపోవడంతో రా రైస్ దించుకోలేమని మిల్లు యజమానులుచేతులెత్తేస్తున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల నుంచి తరలించిన ధాన్యం లారీల్లోనే నిలిచిపోతోంది. మరోవైపు యాదాద్రి భువనగిరి జిల్లాలో హమాలీల కొరత తీవ్ర సమస్యగా మారింది. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి, ఎగుమతి పనులు స్తంభించిపోవడంతో లారీలు రోజుల తరబడి నిలిచిపోతున్నాయి. డ్రైవర్లు, యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం దించుకోవాలని మిల్లర్లు ఒత్తిడి తెస్తుండగా, తగిన సిబ్బంది లేకపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి ఎగుమతి చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పెరుగుతుండగా, వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు మాత్రం సమన్వయం లోపంతో సమస్యను మరింత పెంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక లారీలు నిలిచిపోవడంతో రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయని ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు వాపోతున్నారు. ఒకవైపు మిల్లర్లు ధాన్యం దించుకోలేమంటుండగా, మరోవైపు అధికార యంత్రాంగం మాత్రం ఎగుమతులపై ఒత్తిడి పెంచడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందని అంటున్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని మిల్లుల ట్యాగింగ్ విధానంపై పునర్విమర్శ చేసి, హమాలీల కొరత సమస్యను పరిష్కరించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఇరిగేషన్ ఏఈ పై కత్తి తో దాడి

**ఉన్నతాదికారికి ఫిర్యాదు చేసాడని కక్ష తో**

**ఈఈ కార్యాలయంలోనే వివాదం**

*హుజూర్ నగర్ క్రైమ్, మే20, ప్రభాతవార్త:*

ఇరిగేషన్ ఏఈఈ పై అదే శాఖకు సంబందించిన ఈఈ కార్యాలయ ఉద్యోగి కత్తితో దాడి చేసిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో జరిగింది. కార్యాలయ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం నీటిపారుదల శాఖ లోని సబ్ డివిజన్ 4 లో పనిచేస్తున్న ఏఈఈ జీవన్ కుమార్ పాస్ పోర్ట్ ధరఖాస్తు చేసుకోవడానికి ఎన్ వో సి కొరకు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయమలో అప్లై చేసుకున్నాడు. ఆ ఫైల్ ను డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ గా పనిచేసే వరుణ్ కు ఇచ్చి ఈఈకి ఇచ్చి సంతకాలు చేయించాలని సూచించారు. 20 రోజుల గడిచినా తన ఫైల్ లో సంతకం కాలేదని గుర్తించిన జీవన్ కుమార్ తను ఎన్ వో సికి ధరఖాస్తు చేసుకున్న విషయాన్ని ఈ నెల 19 న ఈ ఈ రామకిషోర్ ను కార్యాలయంలో కలిసి అడిగాడు. దీంతో ఈ ఈ రామ కిషోర్ డిఏఓ ను పిలిచి ఫైల్ ఫార్వార్డ్ చేయాలని సూచించారు. తనను కావాలనే అదికారి వద్దకు పిలిపించి అవమానపరిచారని భావించిన వరుణ్ సాయంత్రం కార్యాలయంలోనే ఏఈఈ జీవన్ కుమార్ తో గొడవ పడ్డాడు. బుధవారం పనిమీద కార్యాలయంకి వచ్చి కూర్చుని ఉన్న ఏఈఈ జీవన్ కుమార్ ని డిఈఓ వరుణ్ వెనుక నుంచి దాడి చేశాడు . అక్కడే ఉన్న అటెండర్ లు , మిగిలిన కార్యాలయ సిబ్బంది వరుణ్ ను ను నిలవరించి కార్యాలయం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఇంతలో వరుణ్ కుమార్ తను ముందే తెచ్చి స్కూటీ డిక్కీ లో పెట్టుకున్న పొడవాటి కత్తితో మరోమారు ఏఈఈ జీవన్ కుమార్ పై దాడి చేశాడు. ఈదాడిలో జీవన్ కుమార్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై సిబ్బంది 100 కు సమాచారం ఇవ్వడంతో ఇరువురుని పోలీసు స్టేషన్ కు తరలించారు .

## ప్రమాదాల నివారణకు సహకరించాలి

**ఎస్సై శ్రీకాంత్ గౌడ్**

*గరిడేపల్లి, మే 20, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో బుధవారం రాత్రి ప్రమాదాలను నివారణ చర్యల్లో భాగంగా వాహనాల యజమానులకు రేడియం స్టిక్కర్లు అందించారు. రేడియం స్టిక్కర్లను వాహనాలకు అంటించడం ద్వారా కొంతమేరకు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు వాహనాలపై రేడియం స్టిక్కర్లను అందిస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో మనుషులకు, పశువులకు వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, దీంతోపాటు మూగజీవులైన పశువులు కూడా విగత జీవులుగా మారే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఈ ప్రమాదాలను నివారించడంలో భాగంగా రేడియం స్టిక్కర్లను వాహనాలకు, పశువులకు అంటిస్తున్నట్లు తెలిపారు. దీని



ద్వారా రాత్రి సమయంలో భారీ వాహనాలకు ఈ రేడియం స్టిక్కర్ ద్వారా గుర్తించే అవకాశం లభిస్తుందని తద్వారా ప్రమాదం జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో వాహనదారులు, ప్రజలు, పశువుల యజమానులు పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. గరిడేపల్లి లోని పొనుగోడు క్రాస్ రోడ్డు, కల్మలచెరువు క్రాస్ రోడ్డు వద్ద ఈ స్టికర్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణనతో పాటు కులగణన చేపట్టాలి

*నకిరేకల్, ప్రభాతవార్త .మే 20,*

కుల జమిలి పోరాటాల సిద్ధాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న 28వ వర్ధంతిని పురస్కరించుకుని నకిరేకల్ పురపాలిక పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బహుజన కమ్యూనిస్టు పార్టీ (బీసీపీ) నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశీరామ్ మాదిగ ఆధ్వర్యంలో సంఘం జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బహుజన మహాసభ (బీఎంఎస్)కు బీసీపీ రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు, బహుజన కార్మిక సంఘాల సమాఖ్య (బీఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా మారోజు వీరన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం పర్వతాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణనలోనే కులగణన తప్పనిసరిగా చేపట్టాలని, అన్ని కులాల జనాభా గణాంకాలు బయటపెట్టాలని, బీసీలు, ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ, విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మేమెంత మందిమో మాకు అంత వాటా అనే నినాదంతో, కుల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, అయితే కుల జనగణన లేకుండా మహిళా బిల్లును డీలిమిటేషన్ బిల్లుతో కలపడం వల్ల బిల్లు అమలు ఆలస్యమైందని పేర్కొన్నారు. అలాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోటాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# పక్కా ఓటర్ల జాబితా తయారే లక్ష్యం

.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

.సూర్యాపేట, మే 20, ప్రభాతవార్త:



ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన పక్కా ఓటర్ల జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం రాజకీయ పార్టీల ముఖ్య లక్ష్యంగా ఉండాలని తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ఖచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులు మరియు రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 15 నుంచి ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 15 నుంచి 24 వరకు బూత్ స్థాయి అధికారులకు శిక్షణ, ప్రిపరేషన్, ప్రింటింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి సమగ్ర విచారణ చేపడతారని వెల్లడించారు. జూలై 24న పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కారం, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా అధికారిక ప్రచురణ జరుగుతుందని వివరించారు. బీఎల్ఓల పాత్ర కీలకం, కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి క్షుణ్ణంగా విచారణ చేసిన అనంతరం మాత్రమే కొత్త ఓటరు నమోదు చేపడతారని తెలిపారు. స్థానికంగా మరణించిన వారి పేర్ల తొలగింపు, వలస వెళ్లిన వారిని గుర్తించడం, అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం వంటి బాధ్యతలు బీఎల్ఓలపై ఉంటాయని చెప్పారు. కొత్త పోలింగ్ కేంద్రాల్లో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూడాలని, ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా సమీప ప్రాంతాల్లోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఫామ్6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో మార్పులు, సవరణలు, చేర్పుల కోసం ఫామ్8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు చెక్కిలం రాజేశ్వర రావు, ఎం డి అజిద్, వి రవి, కె కరుణాకర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎండాకాలమే పొంగిపొర్లేవానకాలంలో పరిస్థితి ఏంటో

**మురుగు నిండి మట్టిరోడ్లపై ఏరులైపారుతున్న వైనం**
**మురుగు నీటి నుంచి నడవడంతో అరికాళ్ళకు తెగుళ్లు.**
**నిర్మాణ లోపంతోనే పేరుకుపోయిన చెత్తచెదారం**
**దోమలు, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు**
**పక్షం రోజులకే పదిసార్లు క్లీన్ చేసిన అంతే సంగతులు**
**ఎమ్మెల్యే చొరవ చూపాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి**

మునుగోడు మే 20 (ప్రభాత వార్త)





లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలలో ప్రజా అవసరాలకు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా మారుతుంది. పాలకుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరసి ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సరైన పద్ధతిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగు నిండి మట్టిరోడ్లపై ఎండాకాలమే పొంగిపొర్లితే... మరి వానాకాలంలో మురుగు నీరుతో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందోనని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్న సంఘటన నల్లగొండ జిల్లా, మునుగోడు మండలం, చీకటిమామిడి గ్రామంలో కనిపిస్తుంది...వివరాల్లోకి వెళ్తే చీకటిమామిడి గ్రామంలో దాదాపుగా 4 వేల మందికి పైగా జనాభా ఉన్నారు.15 వందలకి పైగా నివాసాలు ఉన్నాయి.అయితే గ్రామానికి సంబంధించిన మురుగు నీరు ఆర్ అండ్ బి రోడ్డుకు అనుకోని ఓపెన్ డ్రైనేజీ కలదు. వర్షపు నీరు, మురుగునీరు కలిపి ఊరు చివరనన్న బచ్చన్న కుంటలోకి వెళ్ళేవి. కాలం మారుతున్న కొద్దీ మనుషులకు భూములపై మక్కువ పెరిగి కబ్జాలు చేయడం అలవాటుగా మారింది. ఇందులో భాగంగానే మాజీ గ్రామ సర్పంచ్ కుటుంబం గ్రామానికి చెందిన మరొక వ్యక్తితో కుమ్మక్కై మురుగునీరు,వరద ప్రవాహం బచ్చన్న కుంటలకు వెళ్లకుండా మట్టితో అడ్డు కట్టా వేసి బచ్చన్న కుంటను కబ్జా చేసి నివాసాలుగా మార్చిన విషయం గ్రామ ప్రజలకు విధితమే.. ఇలా బచ్చన్న కుంట కనుమరుగు కావడంతో మురుగు నీరుకు తావు లేకుండా పోయింది. ఇదే అదునుగా మార్చుకొని గ్రామానికి ఆనుకుని దళిత కుటుంబాలు మరికొంత మంది బిసి కుటుంబాలు తమ వ్యవసాయ భూమిలోకి వెళ్లే మట్టి రోడ్డుకు మురుగునీరును అలాగే వర్షపు నీరును మళ్లించి రోడ్డును బురదకుపంగా చేసి కిలోమీటర్ దూరంలోవున్న ప్రకృతి సిద్ధమైన లోట్ల వాగులోకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించాలని అప్పటి సర్పంచ్ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారులను మభ్యపెట్టి గ్రామ పాలకవర్గం తీర్మానం చేయకున్న చేసినట్లుగా అక్రమంగా తీర్మానాన్ని సృష్టించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అస్తవ్యస్తంగా చేపట్టారు. డ్రైనేజీ నుండి రోడ్ల వెంట మురుగునీరు పారడంతో వేరే దారి లేక ఆ మురుగునీరు నుండే రైతులు తమ వ్యవసాయ పొలంలోకి నడుచుకుంటూ వెళ్లడంతో అరికాళ్ళకు తెగుళ్ల వచ్చాయి

**ఆ సమయంలో దళిత రైతుల ఆందోళన, రిలే దీక్షలు**

ఆ సమయంలో దళిత కుటుంబాల రైతులు, కొంతమంది బిసి కుటుంబాల రైతులు కలిసి ప్రకృతి సిద్ధమైన లోట్ల వాగులోకి మురికి కాల్వ నిర్మాణం చేపట్టవద్దని పెద్ద ఎత్తున ఆందోళనలు, రిలే దీక్షలు చేపట్టారు. అయినా అధికారుల అండతో ఆర్థిక బలంతో గ్రామ సర్పంచ్ ఆమె రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రైతులను అరెస్టు చేయించి పోలీసుల బందోబస్తుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. గ్రామ మాజీ సర్పంచ్ భర్తే కాంట్రాక్టర్ కావడంతో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సక్రమంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించకపోవడంతో ప్లాస్టిక్, చెత్తచెదారం పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోతుంది. గ్రామపంచాయతీ కార్మికులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించినప్పటికీ గత కొంతకాలంగా ఇదే పరిస్థితి దాపురిస్తుంది.. ఒక పీటు సైజులో పైపులైన్ నిర్మాణం చేయడం వల్ల పక్షం రోజులకే పదిసార్లు డ్రైనేజీలోని మురుగును గ్రామ కార్మికులు క్లీన్ చేస్తున్నప్పటికీ ప్రజల వాడకంతో ఫలితం లేకుండా పోతుంది

**ఎమ్మెల్యే చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి**

చింతల లోకేష్ మొదటి వార్డు సభ్యులుదాదాపుగా 10 లక్షల రూపాయలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం మురుగు నిండి రోడ్లపై ఏరులైపారుతుండడంతో దోమలు, పందులు, కుక్కల బెడదతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఇప్పటికైనా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మా గ్రామం పై ప్రత్యేక చొరవచూపి క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఇందుకు గల కారణాలను తెలుసుకొని సంబంధికులపై చర్యలు చేపట్టాలని ప్రకృతి సిద్ధమైన లోట్లవాగులోకి నిర్మించిన మురుగు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తొలగించాలని.. ఆర్ అండ్ బి రోడ్డును ఆనుకొనివున్న బచ్చన్నకుంటలకు ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఓపెన్ డ్రైనేజీ నిర్మాణమే ఉత్తమం**

గత ఐదు సంవత్సరాల క్రితం దాదాపు 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఊరికి కిలోమీటర్ దూరంలో ఉన్న లొట్ల వాగులోకి పీటు సైజులో పైపులైన్ వేశారు. ఊరి జనాభా పెద్ద సంఖ్యలో ఉండడం వలన ఊరికి సంబంధించిన మురుగు కాలువల్లో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్తాచెదారం, ముంజలు, పనికి రాని వస్తువులను ప్రజలు పడేయడం వల్ల మురుగునీరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ జామ్ అవుతుంది. అలాగే పైప్ లైన్ లోపలి భాగంలో సిమెంటు కాంక్రీట్ తో వేసిన బెడ్ మురికి నీరు ప్రవాహంతో కొట్టుకుపోయింది. 15 రోజులకు 10 సార్లు మా గ్రామ పంచాయతీ సిబ్బందితో క్లీన్ చేస్తున్నాము. అయినా సమస్య పరిష్కారం కావడం లేదు.. ఓపెన్ డ్రైనేజీ అయితే బాగుంటుంది.

# డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాప్తంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఎంపీడీఓలు, హౌసింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల వద్ద రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి సౌకర్యాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి సంబంధించిన పనులను నిర్దిష్ట ప్రణాళికతో పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు, ఏఈ శ్రీరాములు, ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సహకారంతో పంట పొలాల దారుల అభివృద్ధి



**జాజిరెడ్డిగూడెం, మే 20 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం గ్రామ రైతులు వ్యవసాయ భూములకు సరైన దారులు లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పంట పొలాల బాటల అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. గట్ల వెంట, కాలువల వెంట, డొంక దారుల ద్వారా పొలాలకు వెళ్లాల్సి రావడంతో పంటల రవాణా కష్టంగా మారడంతో పాటు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి.ఈ నేపథ్యంలో కేసారం శ్రీకంఠ మహేశ్వర స్వామి దేవాలయం వద్ద నుంచి పెద్దచింత వరకు ఉన్న లక్ష్మీదేవి కాలువ డొంక దారిని బాగుచేయాలని రైతులు నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి రైతు ఎకరాకు రూ.50 నుంచి రూ.100 వరకు సొమ్ము సమకూర్చి జేసీబీ పనులను ప్రారంభించారు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీకాంత్, ఎస్ఐ సైదులు, జాజిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, మూడవ వార్డు సభ్యుడు ఎల్మకంటి యాదగిరి, పదో వార్డు సభ్యురాలు నోముల స్వాతి నరేష్, కుంభం సత్తయ్య, బోయపల్లి వీరయ్య, బోయపల్లి వీరసోములు, ఎల్మకంటి వీరయ్య, కుంభం వీరయ్య, నిమ్మల మల్లేష్, సైదులు, కిరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## 20 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల క్రమబద్ధీకరణ

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల క్రమబద్ధీకరణ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం కీలక అడుగు వేసింది. జిల్లాకు చెందిన 20 మంది పంచాయతీ కార్యదర్శులకు సర్వీసులను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఉద్యోగ వర్గాల్లో హర్షాతిరేకాలకు దారితీసింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ. భాస్కర్ రావు సంబంధిత ఉత్తర్వులను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రామీణ పరిపాలనలో పంచాయతీ కార్యదర్శుల బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యదర్శులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని సూచించారు. సర్వీసులు క్రమబద్ధీకరణ పొందిన అధికారులు ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. జిల్లాలో త్వరలో చేపట్టనున్న సాధారణ బదిలీల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఉద్యోగులు సహకరించాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీజీఈజేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్, టీజీవోస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల క్రమబద్ధీకరణ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల తీసుకుంటున్న సానుకూల చర్యలకు నిదర్శనమన్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘాలు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో జరగబోయే సాధారణ బదిలీలను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవోస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ధరణికోట భగత్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వ పరిపాలనను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న పంచాయతీ కార్యదర్శుల సేవలు ప్రశంసనీయమన్నారు. సర్వీసు ఉత్తర్వులు అందుకున్న కార్యదర్శులకు అభినందనలు తెలియజేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సంఘాలు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. సర్వీసు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు అందుకున్న పంచాయతీ కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి, టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ శ్రీ మందడి ఉపేందర్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ధరణికోట భగత్, టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు సి. జగన్ మోహన్ ప్రసాద్, టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి కె. శ్రీకాంత్ తదితరులను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్‌డీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. సిద్దేశ్వర్‌తో పాటు ఉపేష్, మహేష్, సర్వర్ నాయక్, రాజు నరేందర్, వెంకటేష్, మహేందర్ , జిల్లాలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది



## గట్టికల్ సర్పంచ్ కి మాతృవియోగం

**రాయపర్తి ప్రభాతవార్త మే 20**

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండలం,గట్టికల్ గ్రామ సర్పంచ్ చేవ్వ హేమలత గారి తల్లిగారు, నెక్కొండ మండలం,అలంకార్ పేట గ్రామంలో మరణించగా వారి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన.రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ వర్ధనపేట ఏఎంసీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ ..పెండ్లి మహేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మండల ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్ ,మండల సీనియర్ నాయకులు ఉళ్ళేంగుల యాదగిరి,మాందాటి సుదర్శన్ రెడ్డి, ఎండి నయీమ్,ఎనగందుల మురళి,గట్టికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాంచార్ల లక్ష్మణ చారి, నరసింహుల రాములు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రామాలయ చోరీ కేసుకు తెరదించిన ఆత్మకూరు పోలీసులు

**ఆత్మకూరు, ప్రభాత వార్త మే 20:**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గుడెప్పాడు గ్రామంలోని శ్రీ రామాలయంలో జరిగిన చోరీ కేసును ఆత్మకూరు పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. చోరీకి గురైన రూ.2.43 లక్షల విలువైన 1080 గ్రాముల వెండి వస్తువులను పూర్తి స్థాయిలో స్వాధీనం చేసుకున్నారు. గర్భగుడి తాళాలు పగులగొట్టి వెండి శఠగోపాలు, వెండి పళ్లాలు, గిన్నె, గద, చెంబా తదితర వస్తువులను అపహరించినట్లు పోలీసులు తెలిపారు. వాహన తనిఖీల్లో అనుమానాస్పద కారును నిలిపి తనిఖీ చేయగా భీమవరానికి చెందిన కల్లకూరి కిరణ్ బాబు, అనంతపురం జిల్లా యాడికి గ్రామానికి చెందిన కదవకల్లు సందీప్ కుమార్ నేరాన్ని ఒప్పుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసు ఛేదనలో ఆత్మకూరు సీఐ సంతోష్ తో పాటు పోలీసులు శ్రీనివాస్, తిరుపతి, కటకం శ్రీను కీలక పాత్ర పోషించగా, వారి సేవలను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి

**: గ్రామీణ అభివృద్ధి శాఖ రాష్ట్ర కమిషనర్ దాన కిషోర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి సెర్ప్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేపై సమీక్ష చేపట్టారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ నరేగా కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 30 వరకు మాత్రమే ప్రస్తుత నరేగా విధానం కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. పనుల కోసం ముందురోజే కార్మికులను సమీకరించాలని, పనులు గ్రామ హేబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించాలని, అసైన్డ్ భూముల్లో ఫామ్‌పాండ్ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం జిల్లా కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి పురోగతిని పర్యవేక్షించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ముఖ్యమంత్రి సుమారు 8 వేల వీవో భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో, రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన పనులను బుక్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మెటీరియల్ కాంపోనెంట్‌కు రూ.408.79 కోట్ల పరిపాలనా అనుమతులు లభించగా, ఇప్పటివరకు రూ.65.20 కోట్ల మేర మాత్రమే క్లెయిమ్ చేయబడిందని, ఇంకా రూ.343.59 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నిధులను రాబోయే 40 రోజుల్లో పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాకు సగటున రూ.30 కోట్లకు పైగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. గత ఏడాది నీటి సంరక్షణ పనుల్లో పలువురు కలెక్టర్లు కేంద్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ ఏడాది కూడా వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను వెంటనే పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పనితీరు తక్కువగా ఉన్న మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించాలని ఆదేశించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని, అర్హులైన వారందరికీ వెంటనే కొత్త జాబ్ కార్డులు జారీ చేయాలని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 41 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, అందులో పోస్టల్ శాఖ ద్వారా 21 లక్షల మందికి నగదు రూపంలో పెన్షన్ పంపిణీ జరుగుతోందని, పట్టణ ప్రాంతాల్లో మరో 20 లక్షల మందికి బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్లు జమ అవుతున్నాయని తెలిపారు. ఫేస్ రికగ్నిషన్ విధానం అమలుతో మరణించిన లేదా వలస వెళ్లిన లబ్ధిదారుల కారణంగా ఇప్పటికే సుమారు 20 వేల పెన్షన్లు తగ్గినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులందరికీ లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియ చేపడుతున్నామని, ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో నిర్వహించిన పైలట్ సర్వేలో సుమారు 9 శాతం మంది లబ్ధిదారులు మరణించినట్లు గుర్తించామని తెలిపారు. లైవ్ ఆథెంటికేషన్ పూర్తయ్యే సమయానికి కనీసం 5 శాతం మరణించిన లబ్ధిదారుల కేసులు గుర్తించినా మరో లక్ష మంది కొత్త అర్హులకు పెన్షన్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. పెద్దపల్లి, జగిత్యాల, కొత్తగూడెం, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో ఇంకా సుమారు 2 వేల పోస్టల్ పంపిణీలు మాత్రమే ఉన్నాయని, వాటిని కూడా బ్యాంకింగ్ విధానానికి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్రంలో 80 నుంచి 100 శాతం తీవ్ర దివ్యాంగత కలిగిన సుమారు 23 వేల మంది ఉన్నారని, కొత్త పింఛన్ల మంజూరులో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఎన్‌పీఏలను పూర్తిగా సున్నాకి తగ్గించడం అభినందనీయమని పేర్కొన్న దాన కిషోర్, జగిత్యాల, పెద్దపల్లి, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలు కూడా త్వరలోనే ఎన్‌పీఏలను జీరో స్థాయికి తీసుకురానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి నెల జిల్లా కలెక్టర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుకు సంబంధించి కొత్త జీవో విడుదలైందని, ఈ పథకం అమలు బాధ్యత గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం అమలుకు ఎంపీడీవోలే అధికారులని పేర్కొన్నారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన పేద కుటుంబాలకు ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్డీఓ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దామెరలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**రూ.2 లక్షల విలువైన నల్లపూసల గొలుసు అపహరణ..**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన**



**దామెర, మే 20, ప్రభాత వార్త**

దామెర మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం, హింగే రవీందర్ తండ్రి లేట్ రామారావుకు చెందిన ఇంటికి తాళం వేసి ఉండగా గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.ఇంట్లో ఉన్న సుమారు రూ.2 లక్షల విలువైన నల్లపూసల గొలుసును అపహరించినట్లు సమాచారం. చోరీ అనంతరం ఆధారాలు దొరకకుండా ఉండేందుకు ఇంటికి అమర్చిన సీసీ కెమెరా వైర్లను కూడా కట్ చేసి దుండగులు పరారైనట్లు తెలిసింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఆధారాలు మరియు ఇతర క్లూల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

## ముమ్మరంగా టి యూ డబ్ల్యూ జే ( ఐజేయూ ) సభ్యత్వ నమోదు

**నిడమనూరు ప్రభాత వార్త మే 20**

నిడమనూరులో టియూ డబ్ల్యూ జే ( ఐజేయూ ) నమోదు కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు బుధవారం మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన, ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు, వంటి సౌకర్యాల కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని వారు అన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్, యాదాద్రి, భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టకు నూతన అక్రిడేషన్ల విషయంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) నల్లగొండ జిల్లా శాఖ కోరిక మేరకు ఈ రెండు సెంటర్లలో నూతన అక్రిడేషన్లను తగు జీ కే. శ్రీనివాస్ రెడ్డి స్థానిక పాత్రికేయులకు, జిల్లా శాఖకు హామీ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సూరయ్య,(వార్త) కున్ రెడ్డి బాల కోటిరెడ్డి(తొలి సాక్షి) ఉమ్మడి వెంకట్ రెడ్డి ( ప్రజా జ్యోతి ) నరహరి(సాక్షి ) జువ్వి రాజు( మన తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.